**లక్ష్యం** సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

**లక్ష్యం** సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:304 శనివారం 27-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# భారత్ సూపర్ పవర్
# కావడం ఖాయం

- వేల ఏళ్ల క్రితమే ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిన దేశం మనది
- సంస్కృతి-విజ్ఞానాలతో పరిఢవిల్లిన చరిత్ర మన సొంతం
- సున్నాను ఆవిష్కరించాం...భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు చేయాలి
- దేశ సంస్కృతిని పరిరక్షిస్తూ... దేశాభివృద్ధికి ఆర్ఎస్ఎస్ చీఫ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం
- తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు




**తిరుపతి, డిసెంబర్ 26 లక్ష్యం న్యూస్**

భారతదేశం త్వరలోనే సూపర్ పవర్ కావడం ఖాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సుకు సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ తో కలిసి సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వివిధ యుద్ధ పరికరాల నమూనాలను సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సంస్కృతి, సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. మన దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ మంచి వేదిక. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా పరిఢవిల్లింది. ఎన్నో వేల ఏళ్ల క్రితమే అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో హరప్పా నాగరికత ద్వారా చాటి చెప్పాం. 2900 ఏళ్ల క్రితమే యోగాభ్యాసం చేశాం... ఇప్పుడు 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. యోగా పాటిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రధాని మోదీ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించాం. 2600 ఏళ్ల క్రితమే భారత దేశం ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించింది. పూర్వ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తక్షశిల విశ్వ విద్యాలయం నిర్మించుకున్న దేశం మన భారత దేశం. 1600 ఏళ్ల క్రితమే నలంద యూనివర్శిటీ ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత మనది... జీరోను భారతీయులే కనుగొన్నారు. మెదడుకు పదును పెట్టే చదరంగ క్రీడను కనిపెట్టిన ఘనత కూడా మన భారతీయులదే. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన నిపుణులు మన భారత దేశం సొంతం. అస్ట్రానమీలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, ఆర్థిక శాస్త్రంలో కౌటిల్యుడు వంటి గొప్ప వారున్నారు. వీళ్లందరూ మనకు స్ఫూర్తిని కలిగించేలా చరిత్ర సృష్టించారు."అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.




**2 వేల ఏళ్ల క్రితమే అగ్రదేశంగా భారత్**

"మన భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు... మరింత విస్తృత పరిచేందుకు భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ అద్భుతంగా కృషి చేస్తోంది. దక్షిణ భారత దేశంలో ఏడవ భారతీయ విజ్ఞాన్ సమ్మేళనాన్ని తిరుపతిలో నిర్వహించడం ఆనందంగా ఉంది. పవిత్ర ప్రాంతమైన తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు... వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయి. అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్పెయిన్, జర్మనీ, రష్యా, జపాన్ వంటి దేశాల్లో 2 వేల ఏళ్ల క్రితం భారత దేశానికంటే ఎంతో వెనుకబడి ఉన్నాయి. 2 వేల ఏళ్ల క్రితం ప్రపంచంలోనే భారత దేశం 40 శాతం జీడీపీని కలిగి ఉండేది. నాలెడ్జ్ ఎకానమీలో భారత్ ఎప్పుడూ సూపర్ పవర్ గానే ఉండేది... కానీ విదేశీ పాలన, స్వాతంత్ర్యం వచ్చాక మనం చేసుకున్న కొన్ని పాలసీల వల్ల దేశం ఇబ్బంది పడింది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి... ఐటీ రెవల్యూషన్ అందిపుచుకున్నాం. వివిధ దేశాల్లోని ప్రముఖ సంస్థలకు భారతీయులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2047 నాటికి భారత దేశం ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలుస్తుంది. ప్రతి జంట ముగ్గురు పిల్లలు కనాలని మోహన్ భగవత్ చెబుతున్నారు... నేనూ అదే చెబుతున్నా. ఇప్పుడు మన జనాభానే ఆస్తిగా మారారు.

# వైసీపీ హయాంలో గ్రామీణాభివృద్ధికి గ్రహణం

## - ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్




**మంగళగిరి, ఎన్టీఆర్ భవన్ లక్ష్యం న్యూస్**

వైసీపీ హయాంలో గ్రామాలను భ్రష్టుపట్టించే పట్టించేందే కాక సిగ్గు లేకుండా నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్లు జగన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాలను స్మశానాలుగా మార్చి, పంచాయతీ వ్యవస్థను కూల్చేసి.. ఈరోజు మళ్లీ నీతులు చెబుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. రాజ్యాంగబద్ధంగా 1973%-%74 అధికరణల ద్వారా పంచాయతీలకు అప్పగించిన అధికారాలను కూడా లెక్కచేయకుండా, పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత జగన్ రెడ్డిదే. రాజ్యాంగబద్ధంగా గ్రామాల అభివృద్ధికి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఎందుకు చేశావు, ఎలా చేశావు అని ప్రశ్నించే అవకాశం కూడా లేకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల హక్కుల్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, విఘాతం కల్పించి, గంగలో కలిపినటువంటి వ్యక్తి జగన్ రెడ్డి. ఇప్పుడు పంచాయతీల గురించి మాట్లాడటం అంటే 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉంది. ఈ రాష్ట్రాన్ని గ్రామీణ వికాసంలో పదేళ్లు వెనక్కి నెట్టిన పాపం నీది కాదా జగన్ రెడ్డి?

కేంద్రం గ్రామాల అభివృద్ధి కోసం ఇచ్చిన రూ.13,000 కోట్ల నిధులను దొంగచాటుగా దారిమళ్లించిన ఘనత నీది. సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, వారి 'చెక్ పవర్' లాక్కుని, వాలంటీర్ల పేరుతో సమాంతర రాజ్యాంగాన్ని నడిపావు. ఉపాధి హామీలో దొంగ మస్తర్లు వేసి వేల కోట్లు బొక్కేసి, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ రావాల్సిన తాగునీటి పథకంలో రూ.4,128 కోట్ల అవినీతికి పాల్పడింది వాస్తవం కాదా? గ్రామాల్లో కనీసం రోడ్డు మీద గుంత పూడ్చడానికి పైసా ఇవ్వకుండా, ఊర్లను అధ్వాన్నంగా మార్చిన నువ్వు ఈరోజు గ్రామాల గురించి మాట్లాడుతుంటే సిగ్గు అనిపించడం లేదా?

# ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఊరట..

ఏపి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో పనిచేస్తూ వైద్యపరమైన కారణాలతో అనర్హులుగా (మెడికల్ అన్‌ఫిట్) తేలిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. అలాంటి వారికి ఇతర ప్రభుత్వ శాఖల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత, అంటే 2020 జనవరి 1 నుంచి మెడికల్ అన్‌ఫిట్‌గా నిర్ధారణ అయిన ఉద్యోగులందరికీ ఈ నిర్ణయం వర్తిస్తుంది. అనారోగ్య కారణాలతో ఉపాధి కోల్పోయిన అనేక మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఈ ఉత్తర్వుల వల్ల గణనీయమైన భరోసా లభించనుంది.గతంలో ఆర్టీసీలో ఉండగా మెడికల్ అన్‌ఫిట్‌గా తేలితే ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చేది. అయితే, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన నేపథ్యంలో, వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి, వారి అర్హతలకు అనుగుణంగా ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తాజా చర్యతో బాధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత లభించనుంది. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.దీనిపై ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. ఏపీఎస్ఆర్టీసీ నుంచి ప్రభుత్వ సేవల్లోకి జనవరి 2020 లో విలీనం అయిన ఉద్యోగులు, వైద్యపరంగా విధులకు అనర్హులుగా ప్రకటించబడిన ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తగిన చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వికలాంగుల హక్కుల చట్టం%-%2016 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. అవసరమైన మేరకు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ప్రత్యామ్నాయ ఉద్యోగాల్లో నియామక అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వివరించారు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆమోదించిన జాబితాలోకి రాని వైద్య కారణాల వలన అనర్హులైన ఉద్యోగులకు, ఆర్టీసీ లో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం మానిటరీ కాంపెన్సేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల సానుకూలత ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరూ నష్టపోకుండా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల జీవన భద్రత, వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## నిత్యం తిరుమలపై
# వైసీపీ కుట్రలు
**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య**




మంగళగిరి లక్ష్యం న్యూస్

నిత్యం తిరుమలపై కుట్రలు చేస్తూ వైసీపీ రాజకీయ పబ్బంగడుపుకుంటోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వేమూరి ఆనంద్ సూర్య ఘాటుగా మండిపడ్డారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం తిరుమలలోనూ, రాష్ట్రవ్యాప్తంగా ఇతర ఆలయాలలోనూ అనూహ్య రద్దీని సైతం సమర్థవంతంగా నిర్వహిస్తోందని, దీన్ని తట్టుకోలేని వైసీపీ ముఠా సాక్షి పత్రిక ద్వారా తొక్కిసలాటలు, ప్రభుత్వ నిర్లక్ష్యం అని తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. స్వయంగా ఎస్పీ తిరుమలలో పర్యటించి ఎలాంటి తొక్కిసలాట జరగలేదని స్పష్టం చేశారని గుర్తుచేస్తూ, నిత్యం ఏదో అపచారం జరిగిపోతున్నట్లు విషప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీసే దుష్ట కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆలయాలపై వ్యాప్తి చేస్తున్న ఈ దుష్ప్రచారం ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని నాశనం చేయడానికి వైసీపీ ప్రారంభించిన దుష్ట సంప్రదాయమని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఆలయాలకు రక్షణ కరువైందని, ఇప్పుడు అధికారం కోల్పోయిన నిత్యం కొత్త కొత్త కుట్రలతో ఆలయాలపై విషం చిమ్ముతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన ఆలయాలను లక్ష్యంగా చేసుకొని జరగని సంఘటనలను జరిగినట్లు అబద్ధాలు పుట్టించి సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారని, ఇది కేవలం ఆలయాలపై దాడి కాదు... కోట్లాది భక్తుల విశ్వాసాలపై ఘోర దాడి అని తీవ్రంగా దుయ్యబట్టారు.

# తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



తిరుపతి లక్ష్యం న్యూస్

తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత గారు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గారు, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా గారు. కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా విజిటర్స్ పుస్తకంలో తన అభిప్రాయాలను రాసిన ముఖ్యమంత్రి.

తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయం అద్భుతంగా నిర్మించారు. పరిసరాలు అందర్నీ ఆకట్టుకునేలా ఆహ్లాదంగా ఉన్నాయి.
- ప్రపంచంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం తిరుపతి, కలియుగ వైకుంఠంగా పిలిచే తిరుమలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు
- దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించాలి. అప్పుడే పోలీసులు అందించే సేవల పట్ల ప్రజల్లో గౌరవం పెరుగుతుంది
- ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో సెక్యూరిటీ, సేఫ్టీ భావన ప్రజల్లో, భక్తుల్లో రావాలి
- గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న తిరుపతి పోలీసులకు అభినందనలు తెలియచేస్తున్నాను
- పీడీ యాక్టు పెట్టి సస్పెక్ట్ షీట్లు తెరిచి నిఘా పెట్టారు.




ఎర్రచందనం స్మగ్లింగ్ ను సమర్థంగా అరికడుతున్నారు.
- సమాజ హితం లేని, రాజ్యాంగపరంగా లేని, చట్టవిరుద్ధమైన చర్యలు ఎప్పుడూ ఆమోదయోగ్యం కావు
- అక్రమాలకు పాల్పడితే టీడీపీ వారైనా కేసులు పెట్టి జైళ్లకు పంపించాం
- రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణ అని ప్రకటించాం. కొందరు సెటిల్మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను
- 2019-24 మధ్య పాలకులు శాంతిభద్రతలు భ్రష్టు పట్టించారు. తిరుమల తిరుపతిలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించారు
- మేం ఎప్పుడు అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా శాంతిభద్రతల్ని చేతుల్లోకి తీసుకోలేదు
- హత్యారాజకీయాలను ఎప్పుడూ ప్రోత్సహించలేదు. శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయి

## పవన్ కల్యాణ్ కు
# ఢిల్లీ హైకోర్టులో ఊరట..



ఢిల్లీ ,లక్ష్యం న్యూస్

టాలీవుడ్ పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా వివిధ ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది.తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ-షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది.ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయదారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి 'ఫ్యాన్ పేజీ' అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 27-12-2025

# ఘనంగా వంగవీటి రంగ 37 వర్ధంతి వేడుకలు

### రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

### పేదల పక్షపాతి వంగవీటి రంగా



**చిలకలూరిపేట డిసెంబర్ 26 (లక్ష్యం న్యూస్ ):**
పట్టణం లో రాధా రంగా మిత్రమండలి వారి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా37వ వర్ధంతి సందర్భంగా భాస్కర్ సెంటర్ లోఉన్న విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమము నకు ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరయ్యారు. ముందుగా వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు మిత్రుడు అచ్చు కోల మురళి రంగా వీరాభిమాని అని రంగా లాగా అచ్చుకోల మురళి కూడా ప్రజాసేవంటే ఎంతో మక్కువ చూపే వ్యక్తి అని ఎన్నో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అని మురళిని అభినందించారు.వంగవీటి మోహన్ రంగా మొట్టమొదటి నుండి కూడా పేద వర్గాలకు, అణగారిన వర్గాలు ఎక్కడైతే ఉన్నాయో ఏ వర్గాలకి ఈ సమాజంలో అన్యాయం జరుగుతుందో ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో ఆ వర్గాల వారికి అండగా ఉంటూ వారి తరఫున పోరాటం చేసి వారికి అండగా నిలబడినటువంటి వ్యక్తి వంగవీటి రంగా. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి రంగా. రంగా చనిపోయి 37 సంవత్సరాలు అయినా కూడా వారి వర్ధంతి, జయంతులు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుతున్నారంటే ఆయన చేసినటువంటి సేవలు, పోరాట ప్రతిమలు ప్రజల్లో ఎలా నాటుకుపోయిందో మనకు అర్థం అవుతుందని రాజశేఖర్ అన్నారు. ఆయన పేరు చెప్పుకొని ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఆ తర్వాత మంత్రులైన అయినవారిని ఎందరినో చూసాం అని ఆయన అన్నారు.ఆ రోజు రంగా ఏ వర్గాలకు అండగా నిలబడ్డారో మనం కూడా అలాగే బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలబడి, రంగా ఏరకంగా వారి అభివృద్ధి కొరకు కృషి చేశారో మనం కూడా అలాగే కృషి చేయడమే రంగాకి మన అర్పించే ఘన నివాళి అని మరి రాజశేఖర్ పేర్కొన్నారు.తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా తన చేతులతో పేద ప్రజలకు భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రాధా రంగా మిత్ర మండలి సభ్యులు బిజెపి పార్టీ నాయకులు పోట్లు పూర్ణచంద్రరావు, మల్లెల శివ నాగేశ్వరరావు , రమణ,ఆముదాల లీలా కిషోర్, తోట శ్రీనివాసరావు,బైరా హనుమంతరావు, ఆవుల రాంకోటేశ్వరావు,అందెల శౌరి,తూబాటి రాజ్యలక్ష్మి,తన్నీరు వీరయ్య,ఇమ్మడి జానకిపతి, జంజనం వెంకటరావ,జల్లెడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా వర్ధంతి వేడుకలు





**పెదకాకాని, డిసెంబర్ 26. లక్ష్యం న్యూస్**
పెదకాకాని మెయిన్ సెంటర్ నందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా వర్ధంతి వేడుకలును రాధా రంగా మిత్రమండలి, యువసేన సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సంఘ నాయకులు బందెల ఉదయ్ శంకర్ మాట్లాడుతూ రంగా పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. తన దగ్గరకు వచ్చిన పేదవారికి తన వంతు సాయం చేసి పేద ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. మండలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి నడిరోడ్డు మీద కూర్చొని నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను కోల్పోయారని అలాంటి మహనీయుల ఆశయాలు కోసం మన భావితరాలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావు, పెండెం విజయబాబు, మునగ సత్యం, గుమ్మాల శివన్నారాయణ, బండారు అప్పారావు, కోనా ప్రసాదు, సిద్ధు,తడవర్తి కోటేశ్వరరావు, కంకణాల గోపి, అప్పికట్ల పోతురాజు, తడవర్తి అప్పారావు, గోపి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సూపర్ పవర్ కావడం ఖాయం



(మొదటిపేజీ తరువాయి )
కొన్ని దేశాలు వయోభారం సమస్యతో ఇబ్బంది పడుతున్నాయి. మనకు ఆ ఇబ్బంది లేదు. తిరుగులేని యువశక్తితో కూడిన దేశం మనది. ఈ సంపదే మన దేశాన్ని అగ్ర భాగంలో నిలుపుతుంది. భారతదేశం నెంబర్-1 స్థానంలోకి వెళ్లనున్న సందర్భంలోనే పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గే వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది. గంగా-కావేరీ నదుల అనుసంధానం అనేది జరగాలి... అప్పుడు నీటి భద్రత కలుగుతుంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత దేశం ఛాంపియన్. దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారు... ఇప్పుడు ప్రధాని నరేంద్ర అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారు. వినూత్న ఆలోచనలు చేయాలి... కొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. భారత దేశం భవిష్యత్తులో సూపర్ పవర్ గా మారబోతోంది. ఇదే సమయంలో దేశాన్ని ప్రపంచ దేశాల ముందు ప్రత్యేకంగా నిలబట్టేంది మన విలువలు, సంప్రదాయాలే. ఆ దిశగా మోహన్ భగవత్ కృషి చేస్తున్నారు. విలువలు, నైతికత వంటి అంశాలను పెంపొందించేందుకు మోహన్ భగవత్ గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. భారతదేశంలో అద్భుతమైన కుటుంబ వ్యవస్థ ఉంది. అందరికీ భద్రత కల్పించేలా మన కుటుంబ వ్యవస్థ ఉంటుంది. మన పురాణాల గురించి పిల్లలకు సోదాహరణంగా వివరించాలి. మన పురాణ పురుషుల గొప్పదనాన్ని యువతకు తెలియచెప్పాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏపీ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు**
"ఏపీలో టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నాం. క్వాంటం, ఏఐ వంటి వాటితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే ఏపీ నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నాం. టెలికాం సంస్కరణలతో కనెక్టివిటీ పెరిగింది. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎయిరో స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్క్ వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ పెద్ద ఎత్తున పెట్టుబడులు విశాఖలో పెట్టబోతోంది. అలాగే ఇంకా చాలా కంపెనీలు ఏపీకి రాబోతున్నాయి. ప్రాంతాల వారీగా ఏయే రంగాల్లో అభివృద్ధి చేయవచ్చో ప్రణాళికలు వేసుకుని రూపొందించాం."అని సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్ రెడ్డి, సంస్కృత విద్యాపీఠం కులపతి జీఎస్ఆర్కే శాస్త్రి పాల్గొన్నారు.

## సూపర్ మ్యాన్ గురించి కాదు... హనుమాన్ గురించి చెప్పండి

- అవతార్ సినిమా గురించి కాదు... భగవంతుని అవతారాల గురించి వివరించండి
- భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో అందర్నీ ఆకట్టుకునేలా సీఎం చంద్రబాబు ప్రసంగం
- చరిత్ర, పురాణ పురుషుల గొప్పదం అర్థమయ్యేలా ముఖ్యమంత్రి ప్రసంగం
- సీఎం ప్రసంగంతో చప్పట్లతో మార్మోగిన భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రాంగంణం

తిరుపతి, డిసెంబర్ 26:
భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. పురాణాలు.. పురాణ పురుషుల గొప్పదనం గురించి సీఎం చక్కగా వివరించారు. భారత దేశం గొప్పదనాన్ని నేటి తరానికి అర్థమయ్యేలా చెప్పిన చంద్రబాబు ప్రసంగానికి సభికుల నుంచి చక్కటి స్పందన వచ్చింది. భారతీయ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా... మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింతగా పరిఢవిల్లింప చేసేలా కృషి చేస్తున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ 7వ సదస్సు తిరుపతిలో ప్రారంభమైంది. ఇలాంటి సదస్సులో సీఎం చంద్రబాబు చేసిన ప్రసంగం అందరిలోనూ ఆలోచనను రేకెత్తించింది.

**మన సంస్కృతిని చాటి చెప్పేవి పురాణాలే**
భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ సదస్సు ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."స్పైడర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్ వంటివి కాకుండా... మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి. హాలీవుడ్ సూపర్ హీరోల కంటే మన పురాణ పురుషులు గొప్ప వారు.. వారి చరిత్రను వివరించాలి. సూపర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడు... ఆ విషయాన్ని యువతకు, చిన్నారులకు చెప్పాలి. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మన అర్జునుడు గొప్ప యోధుడు. మన కృష్ణుని మహిమలు, శివుడి మహత్యం గురించి యువతకు బోధించాలి. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవ్వరూ లేరు... రామరాజ్యం గురించి వివరించాలి. అవతార్ సినిమాకంటే మన భారత, రామాయణాలు గొప్పవి..
భగవంతుని అవతారాల గురించి పిల్లలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. బకాసురుడు, కంసమామ లాంటి రాక్షసుల గురించి కూడా చెప్పాలి. ఎవరు మంచి వాళ్లో... ఎవరు చెడ్డవాళ్లో చెప్పగలిగితే మంచికి, చెడుకి వ్యత్యాసాలు పిల్లలకు తెలుస్తాయి. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణ గాథలతో కూడిన సినిమాలు చేశారు. విలువలను చెబుతూ సినిమాల ద్వారా చైతన్యం తెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్. పురాణాలకు, మన సంస్కృతికి అంతటి గొప్పదనం ఉంది. వీటిని పిల్లలకు వివరించి చెప్పినప్పుడే యువత, చిన్నారుల్లో మనో వికాసం కలుగుతుంది. మన దేశ ఔన్నత్యం గురించి తెలుస్తుంది. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి"అని సీఎం చెప్పారు.



మంత్రి అనగాని సత్య ప్రసాద్, ప్రొఫెసర్ భారత్, డాక్టర్ సతీష్ రెడ్డి, సంస్కృత విద్యాపీఠం కులపతి జీఎస్ఆర్కే శాస్త్రి పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో గ్రామీణాభివృద్ధికి గ్రహణం

(మొదటిపేజీ తరువాయి )
నీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల చావుల్లో 2వ స్థానంలో నిలిచింది. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ముప్పతిప్పలు పెట్టావు. పసుపు, మిర్చి, ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లెక్కితే పట్టించుకోలేదు. పైగా నీ తాతల ఆస్తిలాగా భూమి పాసు పుస్తకాలపై నీ ఫోటోలు వేయించుకుని 'భూ బకాసురుడిలా' ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించావు. అందుకే ప్రజలు విసిగిపోయి నిన్ను 11 సీట్లకు పరిమితం చేసి పక్కన పడుకోబెట్టారు.
కూటమి పాలనలో 'పల్లె పండుగ' : మేము అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే నువ్వు పెట్టిన రూ.1,674 కోట్ల బకాయిలను తీర్చి, పంచాయతీలకు ఊపిరి పోశాం. రూ.7,232 కోట్ల ధాన్యం కొని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. రూ.4,500 కోట్లతో 'పల్లె పండుగ' పేరుతో 4 వేల సీసీ రోడ్లు, 13 వేల నీటి తొట్టెలు, 20 వేల పంట కుంటలు నిర్మించి గ్రామాల రూపురేఖలు మారుస్తున్నాం. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,987 కోట్లు విడుదల చేసి గ్రామ స్వరాజ్యాన్ని మళ్లీ నిలబెడుతున్నాం. చరిత్ర మర్చిపోయి కూటమి ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. ప్రజల విశ్వాసంతో గెలిచిన ప్రభుత్వం ఇది. నీలాగా నిధులు దారిమళ్లించే అలవాటు మాకు లేదు. కేంద్రం ఇచ్చిన ప్రతి పైసాను పారదర్శకంగా పల్లెల కోసమే ఖర్చు చేస్తున్నాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇస్తుంటే చూసి ఓర్వలేక బురద జల్లుతున్నావు. నిజంగా నీకు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంటే.. గతంలో చేసిన తప్పులకు క్షమాపణ చెప్పి మౌనంగా ఉండు, అంతే తప్ప అబద్ధపు ప్రచారాలు చేస్తే ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారు.

# నిత్యం తిరుమలపై వైసీపీ కుట్రలు

(మొదటిపేజీ తరువాయి )
**నిత్యం తిరుమలపై నిరంతర కుట్రలు**
ఒకటా రెండా... తిరుమల కొండపై వైసీపీ మూక చేసిన దారుణాలు, దోపిడీలు, దౌర్జన్యాలు అనేకం అని గుర్తుచేస్తూ... గోశాలలో ఆవులు చనిపోతున్నాయని అబద్ధాలు కట్టి విషం చిమ్మారు. నిత్యాన్నదాన కార్యక్రమం సరిగా లేదంటూ వదంతులు పుట్టించారు. తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామా ఆడించి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేద విద్యార్థులకు రూ.3000 భృతి ఇచ్చి సహకరిస్తున్నందుకు కూడా తప్పుడు విమర్శలు చేశారు. విలేఖర్లు సరదాగా మహాద్వారం గేటుకు తాళం వేసినట్లు ఫొటో దిగితే దాన్ని కూడా తప్పుడు ప్రచారానికి ఉపయోగించారు. టీటీడీ చైర్మన్ క్రిస్టియన్ అంటూ విషప్రచారం చేశారు. భక్తులు పరుగులు తీశారని, తికమక ప్రకటన వల్లే అని ఫేక్ వీడియోతో దుష్ప్రచారం చేశారు. వైసీపీ హయాంలో ముంతాజ్ హోటల్ అనుమతులు ఇచ్చి రద్దు చేసిన కూటమి ప్రభుత్వంపై విషంకక్కారు. డ్రామా ఆర్టిస్టులను పెట్టి తాగుతున్నారని విషం చిమ్మారు... ఇలాంటి నీచమైన కుట్రలతో నిత్యం దిగజారిపోతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ హయాంలో తిరుమల దోపిడీ %-% ఘోర అనర్థాలు చరిత్రలో మహ్మదీయుల దాడుల సమయంలో హిందూ ఆలయాలు, ధర్మం, సంప్రదాయాలు తీవ్రంగా నష్టపోయాయని, ఆలయ భూములు కోల్పోయాయని గుర్తుచేస్తూ... అటువంటి ఘటనలు జగన్ రెడ్డి పాలనలో మరోసారి పునరావృతమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు రాజ్యమేలితే ఎన్ని అనర్థాలు జరుగుతాయో, దేవుడిని కూడా దోచుకుంటారో జగన్ హయాం ఒక ఉదాహరణ అని మండిపడ్డారు. దేవుడిపై నమ్మకం లేని నాస్తికుడైన భూమన కరుణాకర్ రెడ్డిని టీటీడీ చైర్మన్‌గా నియమించి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అస్తవ్యస్తం చేశారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో అన్యమతస్థుల నియామకాలు, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, కొండపై అన్యమత గుర్తులు, టీటీడీ వెబ్‌సైట్‌లో అన్యమత బోధనలు జరిగాయని గుర్తుచేస్తూ... భక్తులకు అశ్లీల వెబ్ లింకులు పంపడం, దర్శనం, వసతి, అద్దె, టోల్ గేట్, ప్రసాదాల ధరలు భారీగా పెంచి సామాన్య భక్తుడికి వెంకన్న దర్శనం అందకుండా చేశారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది లడ్డూలను కరపత్రాల్లా పంచి ఓట్ల కోసం దుర్వినియోగం చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఒకే సామాజిక వర్గానికి అధిక పదవులు కట్టబెట్టారు. అన్నదానంలో నాణ్యత లేని బియ్యం, కల్తీ పదార్థాలు వాడారు. స్వామి నిధులను తిరుపతి మున్సిపాలిటీ పేరుతో దారి మళ్లించి కోట్లు దోచుకున్నారు. వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్ల అమ్మకాలు, దర్శన టిక్కెట్లు, ప్రసాదాల్లో బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. శారదా పీఠానికి నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ భూమి కేటాయింపులు, అనధికార నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. టీటీడీ ఫిక్స్ డిపాజిట్ రూ.5 వేల కోట్లు దారి మళ్లించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యి, పరకామణి దోపిడీ, తలనీలాల స్కాం, శాలువాల దోపిడీ, గోపురం బంగారం మాయం చేసి ఐదేళ్లు తిరుమల ప్రతిష్టను దిగజార్చారని తీవ్రంగా మండిపడ్డారు.

## తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి )
- గత పాలకులు ఇష్టాను సారంగా చేసిన వ్యవహారాలతో ప్రజల్లోనూ రాష్ట్రంలోనూ ఇబ్బందులు తలెత్తాయి.
- కొందరు ఇప్పటికీ అదే రౌడీయిజాన్ని కొనసాగించాలని ప్రయత్నిస్తున్నారు
- ప్రజాస్వామ్యంలో రాజకీయ విధానాల పేరుతో రౌడీయిజం చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోం
- రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదు
- పోస్టర్ల వద్ద కత్తులతో జంతు బలి చేసి ఫ్లెక్సీలపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తారా.?
- వివేకా హత్యకేసులో నేరం చేసిన వ్యక్తులు దానిని ఇతరుల పైకి వేసేందుకు ప్రయత్నించారు
- నేరస్తులు ఎన్ని డ్రామాలు ఆడినా ఎక్కడో ఓ చోట దొరికిపోతారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలి
- బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారు. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించేసి పొదల్లో పారేసి పోయారు
- అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారు
- ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం.
- సామాజిక మాధ్యమాలలో ఇంకా అసభ్య పోస్టులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు.
- ఎన్డీఏ భాగస్వామ్యంలో ఉన్న వారెవరూ ఈ తరహా లో వ్యవహరించటం లేదు
- రాజకీయ ముసుగులో ఉండి నేరాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోం.
- పోలీసు వ్యవస్థ గట్టిగా ఉండాలి. నేరం జరిగిన తర్వాత వ్యవహరించే తీరు చాలా ముఖ్యం.
- దేవాలయాల్లో దాడులు, దొంగతనాలు ఇప్పుడు లేవు
- వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి
- ఎక్కడా చిన్న ఘటన కూడా జరగడానికి వీల్లేదు. టెక్నాలజీని సమర్థంగా వాడుకుని నేర నియంత్రణ చేయాలి
- డ్రోన్స్ ద్వారా పెట్రోలింగ్ చేస్తే విజువల్స్ ఆధారాలుగా మారతాయి. ఇన్విజిబుల్ పోలీస్, విజిబుల్ పోలీసింగ్ ఉండాలని పిలుపునిస్తున్నాను
- కొందరు బజారులోకి వచ్చి నోరు పారేసుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- రౌడీయిజం చేసి పెద్ద నాయకుడు అయిపోతారని భావిస్తే ఎలా. వారు తమ ఇంట్లో పెద్ద నాయకుడు కావచ్చేమో బయటకాదు
- కలియుగ వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు వ్యవహరించాలి
- ఎన్.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 27-12-2025

## ప్రేమ.. శాంతి.. సేవ.. క్రిస్మస్ సందేశం - ఎంపీ కృష్ణ ప్రసాద్



**చీరాల డిసెంబర్ 26 లక్ష్యం న్యూస్**

ప్రేమ శాంతి సేవ క్రైస్తవంలో ఫరిడవిల్లాలని, అదే ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా సర్వ మానవాళికి క్రైస్తవం అందించే సందేశం అని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఎంపీ దంపతులు 109 సంవత్సరాలుగా భాసిల్లుతున్న చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొని అభిషిక్తుల దీవెనలను అందుకున్నారు. అనంతరం ఎంపీ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి ప్రేమను పంచి, శాంతిని సుస్థిరపరిచి, శరణు కోరిన వారికి సేవలందించడమే లక్ష్యంగా క్రైస్తవ్యం కొనసాగుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దంపతుల వెంట స్థానిక టిడిపి నాయకులు డేటా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రజా దర్బార్ కు అర్జీదారులు



**చీరాల డిసెంబర్ 26 లక్ష్యం న్యూస్**

శుక్రవారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు 115 పైగా అర్జీలు అందినట్లు నిర్వాహకులు ప్రకటించారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు ఆదేశానుసారం పి ఫోర్ సిబ్బంది నాయకులు ప్రజల వద్ద నుండి వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 115 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం 80, పించన్లకై 30, పలు సమస్యలపై 5 అర్జీలు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతువరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత , రైతు విభాగం అధ్యక్షులు శేఖర్ , మైనార్టీ సెల్ నాయకులు మొహిద్దిన్, ఉసిరిపాటి సురేష్, అంగిరేకుల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్,కూటమి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఆబ్కారి జిల్లా అధికారిగా నరేష్ కుమార్




**బాపట్ల బ్యూరో డిసెంబర్ 26 లక్ష్యం న్యూస్**

జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్.వి. వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం సంబంధితశాఖ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న మంత్రి నారా లోకేష్
- శిక్షణ పొందిన “76”వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళలు



**మంగళగిరి డిసెంబర్ 26 ( లక్ష్యం న్యూస్)**

మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 76వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ల ద్వారా తమ కుటుంబ జీవనోపాదులను పెంచుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, మాజీ కాన్సిలర్ కటాబత్తుని నిర్మల, రావుల శిరీష రెడ్డి కోడుమూరు ఆదిలక్ష్మి, లతా తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలపై వైసీపీ నేతల దుష్ప్రచారం అంగీకారయోగ్యం కాదు...!

### ప్రజలు గందరగోళానికి గురయ్యేలా అబద్ధాలు చెబుతున్న వైసీపీ నేతలుమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి బ్యూరో డిసెంబర్,26(లక్ష్యంన్యూస్):**

ప్రజా వైద్యసేవలను మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో వైసీపీ నేతలు చేస్తున్న పనికిమాలిన ఆరోపణలు అబద్ధ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రాయచోటి క్యాంపు కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ ప్రజలకు వాస్తవం తెలియకుండా భయం అపోహలు కలిగించడానికి వైసీపీ నేతలు కావాలనే అడ్డగోలుగామాట్లాడుతున్నారని మంత్రి తీవ్రంగా విమర్శించారు.పీపీపీ మోడల్ అనేది దేశాభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన విధానం.దీనికి బీజం వేసింది అటల్ బిహారీ వాజ్‌పేయి అప్పటి నుంచి ఈ విధానం దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతూ వస్తోంది. అదే విధానాన్ని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఆరోగ్య రంగంలో వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడుగు వేస్తే, దాన్ని కూడా రాజకీయ లాభానికోసం వక్రీకరించడం వైసీపీకి అలవాటు అయిందన్నారు.ప్రజా వైద్యసేవలను మరింత బలోపేతం చేయడమే కూటమి




ప్రభుత్వ లక్ష్యం కానీ వైసీపీ నేతలు మాత్రం అబద్ధాలే ప్రచారం చేస్తూ ప్రజల మనసుల్లో భయం నింపే ప్రయత్నం చేస్తున్నారు.జగన్ పాలనలో ఆరోగ్య రంగం కుంచించుకుపోయింది. వైసీపీవి అన్నీ రాజకీయ నాటకాలేనని మంత్రి మండిపడ్డారు.ప్రజలకు మేలు చేసే ప్రతి సంస్కరణను వైసీపీ అడ్డుకోవాలని చూస్తోంది. కానీ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు స్వాగతిస్తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూటమి ప్రభుత్వం ₹2,221 కోట్లు చెల్లించిందనీ, 17 మెడికల్ కాలేజీలను పునాదుల్లోనే వదిలేశారని వాటి సంగతేంటి అనీ మంత్రి ప్రశ్నించారు. రూ“8,550 కోట్ల అంచనాలో వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ“1,550 కోట్లేనని మిగతా డబ్బు ఏక్కడికి పోయిందో అని ఎద్దేవా చేశారు. పులివెందుల కాలేజీపై ఉన్న ప్రే ఇతర కాలేజీలపై ఎందుకు లేదనీ ఒక్క మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌పై జరిగిన అన్యాయం రాష్ట్రం అంతా చూసింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగించేది వైసీపీ నేతలేనని కోటి సంతకాల పేరుతో మీ పార్టీ నాయకులతో ఆడిన ఆటా అంత ప్రజలను మోసం చేయడానికే కదా అనీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు నిజంగా నిర్మాణ దశలోకి రావడం ఓర్వలేని కడుపుమంటే వైసీపీ నేతలు ఇలా ప్రచారం చేస్తున్నారు. పీపీపీ విధానం వల్ల అదనంగా 110 మెడికల్ సీట్లు వస్తున్నాయి. అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు, ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని మంత్రి హెచ్చరించారు.

## విశాఖలో జరుగు సిఐటియు ఆల్ ఇండియా 18వ మహాసభలు జయప్రదం చేయండి

**కడప డిసెంబర్,26 (లక్ష్యం న్యూస్):**

సిఐటియు 18వ ఆల్ ఇండియా మహాసభలు డిసెంబర్ 31 నుంచి,2025 నుంచి జనవరి 4 2026 వరకు విశాఖపట్నంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం సిఐటియు ఆఫీసులో స్టిక్కర్ ను ప్రజా సంఘాల నాయకత్వం విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు ఆంధ్రప్రదేశ్లో జరగడం మొదటి సారిని తెలిపారు.ఈ మహాసభలు అత్యంత ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు కోడ్స్ తీసుకురావడం దుర్మార్గమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖలో మహాసభలు జరగడం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని తెలిపారు. ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తులో పోరాట ప్రణాళిక రూపొందించడం కోసం ఆంధ్రప్రదేశ్ విశాఖ వేదిక కానున్నదని తెలిపారు. కనుక జనవరి 4 వ తేదీ విశాఖలో జరిగే ర్యాలీ, బహిరంగ సభను జిల్లాలో ఉన్నటువంటి కార్మిక



వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ స్టిక్కర్ విడుదలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి సిపిఎం నగర కార్యదర్శి ఏ రామ్మోహన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అన్వేష్ సిఐటియు నగర అధ్యక్షులు చంద్రా రెడ్డి కేవీపీఎస్ నగర కార్యదర్శి నరసింహ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా నాయకులు,నారాయణరెడ్డి ఆప్కాస్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉదయ్ సి.పి.రమణ తదితరులు పాల్గొన్నారు.జిల్లావ్యాప్తంగా శుక్రవారం శనివారం కరపత్రాలు స్టిక్కర్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు.అలాగే ఆదివారం సోమవారం మంగళవారం ఆటో జాతాలు స్కూటర్ జాతాలు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని కోరారు.

## నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్

**పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు**

**ర్యాష్ డ్రైవ్, అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల వినియోగం మైనర్ డ్రైవింగ్ పై కేసులు నమోదు చేస్తాంలికడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరికలి**

**కడప బ్యూరో డిసెంబర్, 26(లక్ష్యం న్యూస్):**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు.సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని ట్రాఫిక్ సి.ఐ తెలిపారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 185



కింద కేసులు బుక్ చేయబడతాయన్నారు.నేరస్థులకు జరిమానాలు మొదటి నేరానికి 10,000 లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, తదుపరి నేరాలకు రూ.15,000 లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమే లేదా రద్దు చేయబడుతుందని సూచించారు. తద్వారా వారు దేశంలో డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే భారతీయ న్యాయ సంహిత(ఇండియన్ పినల్ కోడ్)లోని సెక్షన్ 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని ట్రాఫిక్ సి.ఐ వెల్లడించారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రత్యేక పి జి ఆర్ ఎస్ పై అధికారులు దృష్టి సారించాలి - కలెక్టర్





**బాపట్ల బ్యూరో డిసెంబర్ 26 లక్ష్యం న్యూస్**

ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. దివ్యాంగులు, ఎస్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తమ వంతు సహాయం అందించాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ కోరారు. అంతేకాక జిల్లా అభివృద్ధి కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్టీలు, దివ్యాంగుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అక్కడికక్కడే వాటికి ఆయన పరిష్కార మార్గం చూపారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. దివ్యాంగులు, ఎస్టీల హక్కులను గౌరవించాలన్నారు. మనం చేయగలిగినంత మేరకు సహాయం అందించాలన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆయా శాఖలకు జిల్లా అధికారులు లేకపోవడం ఏమిటన్నారు. అన్ని శాఖలలో జిల్లా అధికారి పోస్ట్ కేటాయింపులు జరిగాయా, అవి ఖాళీగా ఉన్నాయా, పొరుగు జిల్లాల వారు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్నారా వంటి వివరాలపై అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. ఆయా శాఖలలో పనిచేస్తున్న అధికారుల హోదాలను వివరిస్తూ స్పష్టమైన సమగ్రమైన నివేదిక పంపాలన్నారు. ఏదైనా శాఖలకు జిల్లా అధికారి పోస్టు బాపట్లకు కేటాయింపులు జరగకపోతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం - జిల్లా కలెక్టర్.. ఎస్పీ

**బాపట్ల బ్యూరో డిసెంబర్ 26 లక్ష్యం న్యూస్**

గంజాయి ఉత్పత్తుల నియంత్రణ, మహిళలపై నేరాల నియంత్రణపై పటిష్టంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఎస్. పి, బి ఉమామహేశ్వర్లు పేర్కొన్నారు. మత్తు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు నియంత్రణకు అధికారులు చిత్తశుద్ధితో సంయుక్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మత్తు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించారు. గంజాయి ఉత్పత్తుల నియంత్రణ, మహిళలపై నేరాల నియంత్రణలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంపై ఇటీవల కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి బాపట్ల జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. మూడో స్థానంలో రావడానికి అధికారులు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల భారిన యువత పడకుండా తప్పించగలిగామన్నారు. గుర్తించిన 71 ప్రాంతాలలో చిల్లచెట్ల తొలగింపు, సీసీ కెమెరాలు ఏర్పాటు, వినియోగంలో లేని






భవనాలపై నిఘా ఉంచాలన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. గంజాయి వినియోగించే 71 ప్రాంతాలను పోలీసులు గుర్తించారన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు నియంత్రణపై చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. గంజాయి ఉత్పత్తులు పూర్తిగా అరికట్టామన్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి గంజాయి దిగుమతి సైతం అరికట్టామన్నారు. ఆ రాష్ట్రం నుంచి పనులపై జిల్లాకు వచ్చిన కూలీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీవో లు, డీఎస్పీలు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలో ఉద్రిక్తత

## కూటమి వైసిపి పోటాపోటీ రంగా వర్ధంతి కార్యక్రమాలు
## మచిలీపట్నంలో వైసీపీ భారీ ర్యాలీ






**మచిలీపట్నం డిసెంబర్ 27 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నంలో కూటమి వైసిపి పోటాపోటీగా వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం చేపట్టడంతో ఒక్కసారిగా మచిలీపట్నంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది ఎవరికివారు వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడానికి ముందుగా ఏర్పాట్లను చేపట్టడంతో పాటు ఉదయం భారీ ర్యాలీ నిర్వహించడానికి సిద్ధమయ్యారు ఇరు పార్టీలు ర్యాలీ నిర్వహించడానికి సిద్ధం కాగా ఎక్కడ వివాదాలు నెలకొంటాయోనని పోలీసులు ముందస్తు చర్యలను చేపట్టారు మాజీ మంత్రి పేర్ని నాని ఇంటి వద్ద గల వైసిపి కార్యాలయం నుండి వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన వైసిపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరే ప్రయత్నం చేపట్టారు ఇంతలోనే అక్కడికి చేరుకున్న పోలీసులు అక్కడ బారికేట్లను ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ముందుగా కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ అటువైపుగా కొనసాగుతున్న నేపథ్యంలో వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ కూడా కదిలే ప్రయత్నం చేసింది ఎక్కడ ఇరు పార్టీల ర్యాలీలు ఒకే రూట్లో బయలుదేరి తే ఎక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతుందోనని పరిస్థితి వైసిపి నాయకులు కార్యకర్తలు కొంత సమయం పాటించాలని కూటమి ర్యాలీ వెళ్లిన తర్వాత మీరు బయలుదేర వచ్చునని పోలీసులు తెలపగా అక్కడ ఒక్కసారిగా ఉద్రేక్త పరిస్థితి ఏర్పడి మాటలు యుద్ధం కొనసాగింది పోలీసులు వైసీపీ నాయకుల మధ్య కొద్దిసేపు వాద ప్రతి వాదనలు చోటు చేసుకోవడంతో అక్కడ గందరగోళ పరిస్థితి ఏర్పడింది కూటమి ర్యాలీ వెళ్లిన తర్వాత వైసిపి ర్యాలీకి పోలీసులు అనుమతి ఇచ్చారు దీంతో వైసిపి నాయకులు కార్యకర్తలు వంగవీటి మోహనరంగా వర్ధంతి పురస్కరించుకొని పెద్ద ర్యాలీ నిర్వహించారు రామనాయుడుపేట సెంటర్ నుండి మచిలీపట్నం వైసీపీ ఇంచార్జ్ పేర్ని కిట్టు ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ రేవతి సెంటర్ ను కలుపుకొని కోనేరు సెంటర్ వరకు కొనసాగింది ఈ నేపథ్యంలో పలుచోట్ల గల వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే కూటమి ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించడంతోపాటు ఆయా ప్రాంతాలలో గల వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలమాలేసి నివాళులర్పించారు అలాగే మచిలీపట్నం నౌకళ సెంటర్లో గల వంగవీటి మోహనరంగా విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల నారాయణ పూలమాల లేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా మరణించి 37 సంవత్సరాలైనా ఇప్పటికీ ప్రజలు ఆయన్ని దేవుడు లాగా గుర్తించుకున్నారన్నారు రంగా లేకపోయినా వారి కుమారుడు కుమార్తె ఆయన ఆశయాలు ముందుకు తీసుకు వెళుతున్నారని తెలిపారు అలాగే రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో మచిలీపట్నంలో వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# సిపిఎం నేత అప్పల రాజుపై అక్రమంగా పెట్టిన పిడి చట్టం ఎత్తివేయాలి

## ఉద్యమకారులపై పి డి యాక్ట్ ప్రయోగించడం దుర్మార్గమైన చర్య.
## సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను డిమాండ్.




**బద్వేలు డిసెంబర్,26 (లక్ష్యం న్యూస్):**

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.అప్పలరాజు పై అక్రమంగా బనాయించిన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కేసును ఎత్తివేసి అతనిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ఆయనను చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఫార్మా లాబీ కార్పొరేట్లకు కొమ్ము కాసి వారిని సంతృప్తి పర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2013 మే నెలలో నమోదైన కేసు మొదలు తాజాగా రాజయ్యపేట బల్క్ డ్రగ్ పార్క్ కేసు వరకు మొత్తం 19 కేసుల్లో ప్రభుత్వం అప్పలరాజు ను నిందితునిగా పేర్కొందన్నారు. కానీ ఆ 19 కేసుల్లో రెండింటిలో కోర్టులు నిర్దోషిగా తేల్చగా 12 కేసులు మూసి వేయబడ్డాయని ఒక కేసు సివిల్ వివాదంగా ఖరారు చేయగా మరో నాలుగు కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు. ఇందులో 151 సెక్షన్ కేసులే ఎక్కువ కాబట్టి అప్పల రాజును నిర్బంధించాలన్న దుర్బుద్ధితో నమోదు చేసి పిడి చట్టం కేసు అక్రమమని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ప్రజల ప్రయోజనాలు ముఖ్యంగా భూములు కోల్పోతున్న పేద రైతులు అసైన్డ్ భూములు సాగుచేస్తున్న దళిత గిరిజన బలహీనవర్గాల వారికోసం అలాగే వృత్తి ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు ఇతర వృత్తిదార్ల ప్రయోజనాలు కాపాడడానికి అప్పలరాజు ఉద్యమాల్లో పాల్గొంటున్నారన్నారు. వాటికి నాయకత్వం వహిస్తున్నారు తప్ప స్వంత ప్రయోజనాలకోసం కాదని ప్రజల ప్రభుత్వ ఆస్థుల్ని కాపాడే ధ్యేయంతో ప్రజల్ని కదిలించి ఉద్యమాలు నడుపుతున్నందుకే ప్రభుత్వం ఆయనపై కక్షకట్టిందన్నారు. పిడి చట్టం నోటీసులో పేర్కొన్నట్టు అప్పలరాజు భూకబ్జాదారుకాదని కార్పొరేట్ల లాభాల కోసం సముద్ర తీరాన్ని పర్యావరణాన్ని విషతుల్యం చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టి రాజ్యాంగం చట్ట ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని ప్రజలను సమీకరిస్తున్నారే తప్ప ఆయన ఎవరిపైనా గూండాగిరి, చేయలేదన్నారు గంజాయి, ఎర్రచందనం రేపిస్టులు, హ్యూమన్ ట్రాఫికింగ్ చేసేవారిని వదిలి నిజాయితీతో నిస్వార్థంగా ప్రజలకోసం పోరాడుతున్న అప్పల రాజుపై పిడి చట్టం ప్రయోగించడం ప్రభుత్వ నైజాన్ని తెలియజేస్తున్నదన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న అప్పలరాజు పై చట్టవిరుద్దంగా బనాయించిన అక్రమ పిడి చట్టం కేసును ఉపసంహరించి వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాతంత్ర వాదులు, వామపక్ష, లౌకిక పార్టీలు, సంఘాలు ప్రభుత్వ చర్యను ఖండించాలని, పిడి యాక్టు కేసును ఉపసంహరించేలా ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.చాంద్ భాష పట్టణ కమిటీ సభ్యులు ఎస్. రాయప్ప, పార్టీ నాయకులు జి.సుబ్బరాయుడు జి.వెంకటసుబ్బయ్య కార్యకర్తలు రమణ ఓబులేసు నారాయణ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# శతవసంతాల పోరాటాల బలంతో ఎర్రజెండా ఉత్సాహం..
# ప్రజా ఉద్యమాలకు నూతన దిశ - సిపిఐ

- త్యాగాలు, పోరాటాలతో పదిలమైన ఎర్రజెండా..ప్రజల పక్షాన వందేళ్ల
- వందేళ్ల ప్రజా పోరాటాల చరిత్రతో ఎర్రజెండా... నేటికీ నిరంతర ఆశాజ్యోతి
- ప్రజా హక్కుల కోసం ఎర్రజెండా నిరంతర పోరాటం
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య



**మంగళగిరి డిసెంబర్ 26 ( లక్ష్యం న్యూస్)**

ప్రజా పోరాటాల చరిత్రకు వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతవార్షికోత్సవాల ముగింపు సందర్భంగా మంగళగిరి పట్టణంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకా నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆవిష్కరించారు. అలాగే నాలుగో వార్డులోని తోట గోపయ్య చౌక్ వద్ద సిపిఐ జెండాను సందుపట్ల భూపతి ఆవిష్కరించారు. సిపిఐ నియోజకవర్గ మాజీ కార్యదర్శి చిన్ని పిచియ్య, సిపిఐ సీనియర్ నాయకులు కోడూరు సాంబయ్య విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రజా పోరాటాల ఉద్యమాలకు చిరునామాగా నిలిచిన సిపిఐ పార్టీ వందేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ శుభసందర్భంలో పార్టీ శ్రేణులు, అభిమానులు,ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తుందని, పేదలు, కార్మికులు, కర్షకుల పక్షాన ఎర్రజెండా ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ నాలుగో వార్డ్ శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఉయ్యాల సత్యనారాయణ, ముక్కంటి, తోట శివశంకర్ రావు, తోట సుబ్బారావు, కోడూరు శివాజీ, సిహెచ్ భాస్కరరావు, అంజిబాబు, శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వందేళ్ల పోరాటాల బలంతో పీడిత వర్గాల ఆశాజ్యోతిగా ఎర్రజెండా నిలిచిందిసిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్**

ప్రజల సమస్యల పరిష్కారానికి, పేద-బడుగు-బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పోరాటాలు సాగిస్తోందని సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌పేర్కొన్నారు. రత్నాల చెరువులో గల పార్టీ పతాకాలను సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వర రావు, గంజి పట్టాభి లు ఆవిష్కరించారు. పాత మంగళగిరి శాఖ జెండాను బుస్సా బ్రహ్మం ఆవిష్కరించారు. స్థూపానికి నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తపేటలో శాఖ కార్యదర్శి వల్లభపురం నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఇందిరానగర్లో శాఖ కార్యదర్శి గోలి వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. మంగళగిరి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతవార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్ మాట్లాడుతూ వందేళ్ల పోరాటాలతో ముందుకు సాగుతున్న ఎర్రజెండా పీడిత వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తోందని అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, దళితులు, మహిళల హక్కుల కోసం సిపిఐ శతాబ్ద కాలంగా రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజల మధ్య విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి ప్రజాసమస్యల వరకూ సిపిఐ పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. శతవార్షికోత్సవాల ముగింపు, ప్రజా ఉద్యమాలకు నూతన ఆరంభమని ఆయన స్పష్టం చేశారు..ఆయా కార్యక్రమాలలో సిపిఐ నాయకులు ఉడత శ్రీనివాసరావు, నందం చిన్న, వాసు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, వద్దంటి శ్రీను, బిట్రా చిన్న, దోనేపూడి పద్మ, ఎస్కే సుభాని, రాణి, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో ఘనంగా రంగా 37 వ వర్ధంతి నివాళులు

## మహానాడులో రంగా తనయుడు రాధా బాబుతో
## ఉండవల్లి సెంటర్లో ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి తో
## ప్రారంభమైన అన్నదానాలు



**మంగళగిరి డిసెంబర్ 26 (లక్ష్యం న్యూస్)**

వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతి కార్యక్రమాలు వాడ వాడలా పండుగలా జరుకుంటున్న వేల మహానాడులో వంగవీటి మోహన రంగా తనయుడు రాదా ముఖ్య అతిధిగా పాల్గొనగా.. జనసేన యువనేత జొన్న రాజేష్ స్వాగతం పలికి సత్కరించారు.. అనంతరం మధ్యాహ్నం వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జంగాల వెంకటేష్, తోట సాంబశివరావు, జనసేన నాయకులు అంబటి తిరుపతి రావు,వీరిశెట్టి వెంకటేశ్వరరావు, భవనారాయణ, ఆధారంగా మిత్రమండలి సభ్యులు,భాస్కర రావు, నాగు, రమణ, కుసుమ, అడపా నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కూటమి నాయకులు ఉండవల్లిలో**

అనంతరం ఉండవల్లి గ్రామంలో యువ నాయకుడు సింగంశెట్టి హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జొన్న రాజేష్, చవ్వాకుల కోటేష్ బాబు,జంగాల వెంకటేష్, లింగం శెట్టి కిషోర్, దాసరి కృష్ణ, రాజా రమేష్, రాము, బాబా,వంగా నరేంద్ర, తోట సాంబశివరావు,జొన్న శివ, ప్రదీప్, కొండలరావు స్థానిక కూటమినేతలు పాల్గొన్నారు. ఉండవల్లి గ్రామంలో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా జోహార్ వంగవీటి మోహన రంగా అంటూ వారు చేసిన నినాదాలు ఆకాశాన్ని ఉంటాయి..!

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు** రాదా రంగ మిత్ర మండలి సభ్యులు ఉప్పు హరిబాబు, చెవ్వాకుల రాఘవరావు ఇతర ముఖ్యుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసి రంగా గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేద ప్రజలకు పండ్లను పంచారు.

**కూటమి ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్లో**

ఉండవల్లి సెంటర్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి APMSIDC చైర్మన్ మంగళగిరి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటలకు పాల్గొన్నారు. స్థానిక జనసేన నాయకులు చెవ్వాకుల కోటేష్ బాబు, జొన్న రాజేష్, రాజా రమేష్ చల్లపల్లి కి స్వాగతం పలకగా..చిల్లపల్లి రంగా గారి చిత్రపటానికి పూలు సమర్పించి.. సభని ఉద్దేశించి మాట్లాడారు. రంగా గారు చనిపోయిన ఆయన ఆశయాలు ఇంకా బతికే ఉన్నాయని.. ఉండవల్లి సెంటర్లో త్వరలో ఏర్పాటు చేసే రింగులో రంగా గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని లోకేష్ గారు హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారుతీ రావు, వాస శ్రీనివాసరావు, బడే కోమలి, చెవ్వాకుల కోటేష్ బాబు, సామల నాగేశ్వరరావు, జొన్న రాజేష్, చాముండేశ్వరి దేవి, రాము,వీరిశెట్టి వెంకటేశ్వరరావు,శివజ్యోతి,బాబా తెలుగుదేశం నాయకులు దాసరి కృష్ణ, వంగా నరేంద్ర, తోట సాంబశివరావు, ఆధారంగా మిత్రమండలి సభ్యులు చివ్వాకుల రాఘవరావు,ఉప్పు హరిబాబు, పోతురాజు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వీ ఎం రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తాం

## కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రంగా వర్ధంతి కార్యక్రమం



**మంగళగిరి డిసెంబర్ 26 ( లక్ష్యం న్యూస్)**

బడుగు, బలహీన వర్గాల నాయకుడు దివంగత స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని కాపు సంఘం నాయకులు స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గ కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి కాపు సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం వంగవీటి మోహన రంగా చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు అండగా తాము నిలబడతామని తెలిపారు. జై కాపునాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాపు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా కేవలం ఒక కులానికి సంబంధించిన వ్యక్తి కాదని, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహా నాయకుడు అని తెలిపారు. పార్టీలకతీతంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జనసేన నాయకులు అనిల్ బాబు, శివ నాగేంద్రం, నారిశెట్టి చంద్రశేఖర్, కాపు సంఘం నాయకులు తులం సాంబశివరావు, ఇండ్ల సత్యం, బత్తుల గణపతి, యుగంధర్, పోతన చిరంజీవి, నాగేశ్వరరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 27-12-2025

# ముక్కోటి పర్వదినాన భక్తులకు ప్రసాదాల పంపిణీ

## 35 ఏళ్ల సేవా సంప్రదాయానికి కొనసాగింపు

### ముక్కోటి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులకు ప్రసాదాల పంపిణీ కొనసాగింపు

### గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు, చైర్మన్ పందేటి సాంబశివరావు





**మంగళగిరి డిసెంబర్ 26 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఈ నెల 30వ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఉత్తర ద్వారా దర్శనం చేసుకోనున్న భక్తులకు గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు విస్తృతంగా ప్రసాదాల పంపిణీ నిర్వహించనున్నట్లు పందేటి సాంబశివరావు తెలిపారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్డు వెంబడి గల సగర సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా భక్తులకు ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ సేవా కార్యక్రమం మరోసారి భక్తుల మనసులు గెలుచుకోనుంది..ముక్కోటి సందర్భంగా శంకుతీర్థానికి వచ్చే భక్తులకు చక్కర పొంగలి, పులిహార, దద్దోజనం, రవ్వకేసరి తో పాటు వాటర్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సగర సంఘం అధ్యక్షులు, చైర్మన్ పందేటి సాంబశివరావు తెలిపారు. “ముక్కోటి ఏకాదశి వంటి పవిత్ర దినాల్లో శంకుతీర్థానికి వచ్చే భక్తులకు సేవ చేయడం తమకు లభించిన అదృష్టంగా భావిస్తున్నాం. గత 35 సంవత్సరాలుగా గంగ భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ముక్కోటి సందర్భంగా మాత్రమే కాకుండా మహాశివరాత్రి, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరునాళ్ల సమయంలోనూ భక్తులకు ప్రసాదాల పంపిణీ తో పాటు తాగునీరు అందజేస్తూ, ప్రతి నెల అమావాస్యనాడు శివాలయం మెట్ల మార్గం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవాభావాన్ని చాటుతున్నాం” అని అన్నారు.భక్తుల సహకారం, సంఘ సభ్యుల అంకితభావంతోనే ఈ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముక్కోటి సందర్భంగా భక్తులకు ప్రసాదాల పంపిణీకి రూ 2 లక్షల 50 వేల రూపాయల వ్యయం అవుతుందని ఆయన వెల్లడించారు..శతాబ్దాలుగా కొనసాగుతున్న ముక్కోటి పర్వదిన ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ ప్రసాదాల పంపిణీ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక తృప్తితో పాటు సేవా భావాన్ని మరింత బలపరుస్తుందని పలువురు సంఘం వారు అభిప్రాయపడ్డారు. ఈ ఈ సమావేశ కర్నాటి శివ సత్యనారాయణ, కగ్గా శ్రీనివాసరావు, పందేటి శ్రీనివాసరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, రెడ్డి వీర రాఘవులు, కటారి విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పురుషులకు,వాలీబాల్మహిళలకు కబడ్డీ పోటీలు



**కడప డిసెంబర్,26 (లక్ష్యం న్యూస్):**

భారత ప్రభుత్వం క్రీడా మంత్రిత్వ శాఖ, మైభారత్ మరియు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పురుషులకు వాలీబాల్ మహిళలకు కబడ్డీ పోటీలు శనివారం నాడుస్థలం కమలాపురం సి. ఎస్.ఎస్.ఆర్&సి.ఆర్.ఆర్.ఏం,డిగ్రీ అండ్ పీజీ ఆటానమస్ కాలేజ్ క్రీడా మైదానం, కమలాపురం ఉదయం 9.00 గంటల నుండినిర్వహించబడనున్నట్లు కడప శాఖ మైభారత్ యువ అధికారి పి.ప్రదీప్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలలో 16 నుండి 28 సంవత్సరాల లోపు యువకులు, యువతులు పాల్గొనవచ్చని, పోటీలలో గెలుపొందిన జట్లకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు,అందజేయబడతాయని తెలిపారు.వాలీబాల్ పోటీలలో పాల్గొనదలచిన జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవడానికి పీడీ.ఎస్. అద్భుత్ కుమార్ 93814 5406 లేదా జూటూరు విజయ్ కుమార్,91605 31138నంబర్లకు సంప్రదించ గలరని పేర్కొన్నారు.

## కాకాని శివాలయములో

# కానుకల హుండీలు లెక్కింపు

### కానుకల హుండీల ద్వారా ఆదాయం రూ. 64,18,291/-

### అన్నదానము భవనములో హుండీ ద్వారా రూ. 7,80,953/-



**పెదకాకాని, డిసెంబర్ 26. లక్ష్యం న్యూస్ :**

పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శుక్రవారము ఉదయం కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా లాలాపేట గ్రూపు దేవస్థానముల సహాయకమీషనరు పెళ్లూరి సుభద్ర హాజరైనారు.శుక్రవారం ఉదయం 9.00 గంటలకు ప్రారంభమెంన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 71 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.64,18,291/-లు, అన్నదానము హుండీ ద్వారా రూ.7,80,953/-లు, బంగారము 0.043.190 మి.గ్రా, వెండి 0.364.200 గ్రాములు, 3 ఆమెరికన్ డాలర్సు హుండీ ద్వారా ఆదాయము వచ్చినట్లు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు.హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, కెనరాబ్యాంకు పెదకాకానిశాఖ మేనేజర్, సిబ్బంది, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించినారు.

# నీటి నిల్వలను తొలగిద్దాం - దోమల వృద్ధిని అరికడదాం ఇన్చార్జి

## సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి




**తెనాలి డిసెంబర్ 26 (లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని యడ్ల లింగయ్య కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈకార్యక్రమంలో ఇన్చార్జిసహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు తమ ఇంటి లోపల కూడా నిల్వ నీటిలను వారానికొక్కసారైనా మార్చుకొనుట ద్వారా దోమలు గుడ్లు పెట్టుటకు అవకాశం ఉన్న మూలాలు తొలగిపోతాయని తద్వారా దోమలు గుడ్లు పెట్టడం తగ్గి దోమల యొక్క సంఖ్య తగ్గుతుందని తద్వారా వాటి ద్వారా వ్యాపించి మలేరియా , డెంగ్యూ ,చికెన్ గునియా , మెదడువాపు ,బోదకాలు వంటి వ్యాధులు ప్రబలుతాయని , వాటిని అరికట్టుటకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తెనాలి పట్టణం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ చెక్ క్లీన్ కవర్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అనగా వారానికి ఒక్కసారి నీటి నిల్వలను చెక్ చేసుకుని వాటిని శుభ్రపరచుకొని మూతలు పెట్టుకొనుట ద్వారా దోమలు నీటిపై వాలి గుడ్లు పెట్టడానికి అవకాశం ఉండదని తద్వారా దోమ యొక్క పుట్టుకను ఆపుటకు అవకాశం కలుగుతుందని కనుక ప్రజలు ఇంటిలోనూ ఇంటి పరిసరాలలోనూ ఎక్కడ నీటిని నిలవలు లేకుండా చూసుకొనవలెనని కోరారు. పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ దోమ తెరలు వాడుట ద్వారా పూర్తి వస్త్రధారణ ధరించుట ద్వారా సాయంత్రం వేళలో కిటికీలు తలుపులు వేసుకునుట ద్వారా దోమకాటు నుండి తప్పించుకొనే అవకాశం కలుగుతుందని ప్రజలు ఈ జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ బండారు నాగమల్లేశ్వరరావు , హెల్త్ అసిస్టెంట్ దీపాలశ్రీనివాసరావు,ఆలావేణుగోపాలరావు, ఆశాకార్యకర్త విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ వేడుకల లో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి









- ప్రభువు త్యాగాలను స్మరిస్తూ ఆయన మార్గాన్ని అనుసరిద్దాం.
- టీడీపీ, చంద్రబాబు హయాంలోనే క్రైస్తవులకు నిజమైన మేలు.
- క్రీస్తు బోధనలు సమాజనిర్మాణానికి, సన్మార్గానికి ఆదర్శాలు.

**చిలకలూరిపేట డిసెంబర్ - 26 (లక్ష్యం న్యూస్):-**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని తూర్పుమాలపల్లెలోని లూథరన్ చర్చ్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు.ముందుగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. తదనంతరం ఆయన పాస్టర్ల ఆశీర్వాదం తీసుకొని, పిల్లలు ప్రదర్శించిన క్రీస్తుజననం ఘట్టాలను తిలకించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రేమ,క్షమ,ఆనందం, దాతృత్వం నిండిన క్రీస్తు బోధనలు సమాజ నిర్మాణానికి, మానవాళి సన్మార్గానికి గొప్ప ఆదర్శాలని, ప్రభువు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే ఆ పరిశుద్ధాత్మునికి ఇచ్చే ఉన్నతమైన కానుక అని ఆయన అన్నారు.చంద్రబాబు టీడీపీ హయాంలోనే క్రైస్తవులకు నిజమైన మేలు చేశారని ఆయన అన్నారు.మేరీమాత తనయునిగా ఏసుప్రభువు జన్మించిన సుదినం ప్రపంచానికే గొప్ప పండుగగా మారిందని, క్రైస్తవం మతం కాదని, పరోపకారాన్ని కాంక్షించే సన్మార్గమని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే క్రైస్తవులకు నిజమైన మేలు జరిగిందన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం అందించడం, జెరూసలేం యాత్రకు ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం, చర్చిల నిర్మాణానికి నిధుల కేటాయింపు, క్రైస్తవ కార్పొరేషన్ కు బడ్జెట్లో నిధుల కేటాయించడం వంటి నిర్ణయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీలైన క్రైస్తవుల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గతంలో సెమీ క్రిస్మస్ వేడుకల్నికూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వపరంగానే కాకుండా, పార్టీ పదవుల్లోనూ క్రైస్తవులకు టీడీపీ అధినాయకత్వం సముచిత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సిపిఎం పార్టీ వార్డ్ కౌన్సిలర్ పోటీదారుడు సాతులూరి ప్రకాష్, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, పిల్లి లెనిన్, గెరా రాము, వడ్డీని ఏకోశవ, గట్టుపల్లి మాణిక్యారావు, దార్ల సుబ్బారావు, కప్పుల రాంబాబు, మైలా గణేష్, గొట్టిపాటి బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఫైళ్లూ ఈ-ఆఫీస్ విధానంలోనే పంపించాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం,లక్ష్యం న్యూస్ డిసెంబర్ 26**

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇకపై ప్రతి ఫైలు తప్పనిసరిగా ఈ-ఫైల్ రూపంలోనే నిర్వహించాలని, తనకి సమర్పించే ఫైళ్లను కూడా ఈ-విధానంలోనే పంపించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఫిజికల్ ఫైళ్ల నిర్వహణకు పూర్తిగా స్వస్తి పలికి, ఈ-ఆఫీస్ విధానాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అందించనున్నట్లు గుర్తు చేస్తూ స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 17, 18వ తేదీల్లో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ అంశాలపై వివరించే నిమిత్తం కలెక్టరేట్ మీటింగ్ హాలులో అధికారులతో ప్రత్యేక సమావేశం



నిర్వహించిన ఆయన ఈ మేరకు పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

**మనమిత్రపై మరింత అవగాహన పెంచాలి**

ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ‘మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్’ ద్వారా సేవలందించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మనమిత్ర (**95523 00009**)ను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ-ఫైల్ విధానం, ఆన్‌లైన్ సేవల అమలుపై జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.కార్యాలయ ఫైల్ నిర్వహణ, మెమోల జారీ, ఇతర అంశాల్లో ఏజెంట్ స్పేస్, సెర్చ్ బార్ అనే సాంకేతిక సాధనాలను ఉపయోగించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని చెప్పారు.

# వంగవీటి రంగ సేవలు అజరామరం





**గుంటూరు, డిసెంబర్ 26(లక్ష్యం న్యూస్)**

గుంటూరు నగరంపాలెం మూడు బొమ్మల సెంటరు నందు వంగవీటి మోహన రంగ 37 వ వర్ధంతి వేడుకలు టీడీపీ పార్టీ కార్యదర్శి ఘంటా మోనిక అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ,తూరుపు ఎమ్మెల్యే నసీర్,పశ్చిమ ఎమ్మెల్యే మాధవి,జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు,మరియు వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మల్లె ఈశ్వరావు తదితరులు పాల్గోని ,పేద బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికై రంగా చేసిన సేవలను కొనియాడి రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు.

# జగన్ పాపాల ఫలితమే ప్రజల్ని పీడిస్తున్న భూ సమస్యలు : ప్రత్తిపాటి



- ఏడాదిన్నరైనా రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదంటే .. జగన్ ఏస్థాయిలో చిక్కులు పెట్టాడో అర్థం చేసుకోవచ్చు.
- హద్దురాళ్లు, పాస్ పుస్తకాలు, రెవెన్యూ రికార్డుల తారుమారుతో, ప్రజలకు.. ప్రభుత్వ వ్యవస్థలకు తలనొప్పులు సృష్టించాడు.
- నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లకు ఆస్కారం లేదు. రాజమార్గంలో అన్ని అనుమతు లుండటమే అందరికీ మంచిది.
- మాజీ అవినీతిమంత్రి, ఆమె అనుచరులు, కుటుంబసభ్యులు కాలువలు, చెరువులు, డొంకలు, జాతీయ రహదారి భూముల్ని కూడా ప్రజలకు అంటగట్టి.. పరారయ్యారు.
- స్వయం సహాయక సంఘాల సొమ్ము కాజేసిన వారు డబ్బు తిరిగి చెల్లించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు.
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ ) నిర్వహించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట,డిసెంబర్ -26 (లక్ష్యం న్యూస్ ):-** జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలని, వాటి పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో భూ వివాదాలకు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటుచేయాలని సూచించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మీడియాతో మాట్లాడారు.

### ప్రజల ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికిపోయాడు..

సర్వేనంబర్లు, రికార్డుల తారుమారుతో ప్రజలకు చెందిన తాతముత్తాతల కాలం నాటి ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికి పోయాడన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని దిగమింగింది కాక.. ప్రజల ఆస్తుల్ని కాజేసే ప్రయత్నంలో, జగన్ రాష్ట్రంలోని భూముల హద్దులు, సర్వేరాళ్లు, పాస్ పుస్తకాల మార్పులతో తప్పులమీద తప్పులు చేయించాడన్నారు. ఒకసారి ఒకరిపేరుపై నమోదైన ఆస్తిని తిరిగి మార్చాలంటే చాలా జఠిలమని, ఏడాదిన్నర అయినా జగన్ సృష్టించిన సమస్యలు పరిష్కారం కాలేదంటే, రెవెన్యూ వివాదాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చున్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతాయుతంగా పరిష్కరించే దిశగా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేస్తున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు.

### టిడ్కో సముదాయంలోనే రేషన్, పింఛన్ల పంపిణీ.. వైద్యసేవలు

టిడ్కో గృహ సముదాయంలోని 4,512 ఇళ్లల్లో 3వేలకు పైగా కుటుంబాలు నివాసముంటున్నాయని, గతంలో ఎలక్ట్రానిక్ విధానంలో గృహాల కేటాయింపు జరిగినందున, ఎక్కువ మంది పైన ఉండటానికి ఇప్పుడు విముఖత చూపుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టిడ్కో సముదాయ ప్రాంగణంలోనే ప్రత్యేక రేషన్ దుకాణం, పింఛన్ల అందజేత నిమిత్తం ఒక సచివాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరామని, అలానే వైద్యసేవల నిమిత్తం వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ వోకు సూచించినట్లు ప్రత్తిపాటి చెప్పారు.

### డ్వాక్రా, మెప్మా సంఘాల సొమ్ము కాజేసిన వారు తిరిగి చెల్లించాల్సిందే

స్వయం సహాయక సంఘాల్లోని (డ్వాక్రా, మెప్మా సంఘాలు) సభ్యులకే తెలియకుండా జగన్ ప్రభుత్వంలో జరిగిన మోసాల్ని ఉపేక్షించేది లేదని, అక్రమంగా డబ్బు కాజేసిన ప్రతి ఒక్కరినుంచి సొమ్ము రికవరీ చేయిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సమస్య తీవ్రతను కలెక్టర్ ఇప్పటికే ముఖ్యమంత్రికి తెలియచేశార ని, మహిళలకు తెలియకుండా డబ్బు కాజేసినవారు, తప్పు గ్రహించి సొమ్ము తిరిగి చెల్లించడం వారికే మంచిదని ప్రత్తిపాటి హెచ్చరించారు. అసమర్థపు ముఖ్యమంత్రి అవినీతి పాలన ప్రభావం వల్లే సహకార, స్వయం సహాయక సంఘాల్లో కూడా అవకతవకలు జరిగాయని ప్రత్తిపాటి తెలిపారు. బ్యాంకులకు తెలియకుండానే నిధులు కాజేయడమంటే సామాన్య విషయం కాదన్నారు.

### అవినీతి మంత్రి రియల్ దందా ప్రజల్ని రోడ్లపాలు చేసింది

గత ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి, ఆమె బంధువులు, అనుచరులు భూములపై గీతలు గీసి, లేఅవుట్ల పేరుతో ప్రజల్ని నిలువునా వంచించారని ప్రత్తిపాటి తెలిపారు. నాగార్జున సాగర్ కాలువ గట్టు సహా.. ఇతర కాలువలు, చెరువులు, డొంకల్ని కూడా వదలకుండా ప్లాట్ల పేరిట ప్రజలకు అంటగట్టారన్నారు. నాడు ప్రజలకు మాయమాటలు చెప్పి, అక్రమ లే అవుట్లను వారికి కట్టబెట్టి సొమ్ము చేసుకొనికనిపించకుండా పోయారన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గవ్యాప్తంగా ఈ దందాను కొనసాగించిన వారి స్వలాభం.. నేడు పట్టణాభివృద్ధికి అడ్డంకిగా మారి, ప్రజల్ని రోడ్లపాలు చేసిందన్నారు. గత ఐదేళ్లలో మాజీ అవినీతి మంత్రి, వారి అనుచరులు, కుటుంబసభ్యులు ప్రజల్ని దోచేసి సంతోషంగా ఉన్నారని, వారి మూలంగా నష్టపోయిన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. గత ఐదేళ్లలో జరిగిన రియల్ ఎస్టేట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల వివరాలు బయటకు తీస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. అన్ని నిబంధనలు, అనుమతులతో రాజమార్గంలో ప్లాట్లు అమ్ముకునేలా విధానాలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పట్టణ సీఐ రమేష్, అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలు ముగింపు

**పెదకాకాని, డిసెంబర్ 26. లక్ష్యం న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే వారోత్సవాల నిర్వహణలో భాగంగా శుక్రవారం పెదకాకాని లో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి సిపిఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కొల్లి రంగారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ( బుజ్జి ) మాట్లాడుతూ ,తాడిత పీడిత ప్రజల కోసం అహర్నిశలు పోరాడి ,కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడటమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమన్నారు.స్వతంత్ర పోరాటంలో పాల్గొని . స్వాతంత్ర్యం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఏఐటియుసి కార్మిక సంఘం ద్వారా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వతంత్ర పోరాటంలో కార్మికులను మమేకం చేసి స్వాతంత్ర్యము సిద్ధించేంతవరకు పోరాడి 44 కార్మిక చట్టాలను తెచ్చిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు, ఆనాడు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో జరిగే లోపాలను ఎత్తిచూపి రాజభరణాలు రద్దు రాజ సంస్థానాలను విలీనం కోసం బ్యాంకులు జాతీకరణ చేపట్టే అంతవరకు పోరాటాలు కొనసాగించి భూసంస్కరణ చట్టాలు తేవాలని దున్నేవానిదే భూమి అంటూ రాష్ట్రవ్యాప్తంగా చంద్ర రాజేశ్వరరావు సారధ్యంలో భూ పోరాటాలు కొనసాగించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచి పెట్టిన సిపిఐ పార్టీ అన్నారు , పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను 12



గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే BSNL, విమాన యానం లతోపాటు 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమల సైతం ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చూడటం అత్యంత దుర్మార్గమన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉక్కు ఫ్యాక్టరీ ఇక్కడే ఉంటుంది అని పోరాటాలు చేసి ఇప్పుడు ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయటం సిగ్గుచేటు అన్నారు , గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన 1770 రూపాయలు చొప్పున పండించిన పంట మొత్తాన్ని కొనాలని దళారుల వద్ద రైతులని మోసపోనికుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు అంతేకాకుండా రైతు పండించిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని సిసిఐ లో తేమ శాతం తగ్గిందనే వంకతో రేటు తగ్గించి కొనటం అత్యంత దుర్మార్గమన్నారు రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించాలని క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలన్నారు రైతు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , కుమారి మాట్లాడుతూ పట్టణాలలో రెండు సెంట్లు పల్లె గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న నాలుగు లక్షలు సరిపోవని ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పెదకాకాని సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు రామిశెట్టి శ్రీనివాసరావు బొట్టు శ్రీనివాసరావు బట్టు నాగేశ్వరరావు సిహెచ్ విజయలక్ష్మి దర్శి దేవిక దర్శి లింగారావు వెనిగండ్ల గ్రామ సిపిఐ కార్యదర్శి షేక్ బాజీదు దుర్గం కోట్లు దర్గా దేవదాసు నౌడు సత్యనారాయణ వెంకటేశ్వరరావు ఆనంద్ కాంతారావు పున్నారావు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాటి వారసత్వాన్ని ప్రపంచానికి చాటాలి

## టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి.

**మాచర్ల ఇంచార్ : 26 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)** పల్నాటి వారసత్వాన్ని ప్రపంచానికి చాటేలా చిత్రాలు రావాలని టీడీపీ యువ నాయకులు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ జూలకంటి ఆకాంక్షించారు . శుక్రవారం స్థానిక చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో పద్మిని సినిమాస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చిత్ర షూటింగ్ కార్యక్రమాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి చిత్ర యూనిట్ తో కలిసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రంలోని ఒక సాంగ్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, చిత్రీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శివప్రసాద్, దర్శకులు పఠాన్ నాగూర్ ఖాన్ లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గా జబ్బార్ నాయక్



**విజయపురిసౌత్ : 26 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గా మాచర్ల మండలం రేగులవరం తండా గ్రామానికి చెందిన సభావత్ జబ్బార్ నాయక్ నియామకం అయ్యారు.జబ్బార్ నాయక్ తెలుగుదేశం పార్టీ లో చురుకైన కార్యకర్త గా వ్యవహరిస్తున్నారు. తనను పార్టీ గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడు గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేష్,నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు,మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కి జబ్బార్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.టీడీపీ నేతలు వజ్రం నాయక్,గునదలా నాయక్,రాజ్ కుమార్ నాయక్ తదితరులు జబ్బార్ నాయక్ ను అభినందించారు.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం,ప్రజారోగ్యానికి వరం - ప్రత్తిపాటి

### కూటమిప్రభుత్వంలో ప్రజలకు అనారోగ్య సమస్యల బాధలుండవు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట డిసెంబర్ - 26 (లక్ష్యం న్యూస్):-** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం తమ ఆరోగ్య రక్షణకు ప్రజలకు ప్రభుత్వం అందించిన గొప్ప వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేశారు. 32 మంది లబ్ధిదారులు..వారి కుటుంబసభ్యులకు రూ.13.45 లక్షల విలువైన చెక్కుల్ని అందచేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.కూటమిప్రభుత్వంలో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదనే సదుద్దేశంతోనే, ముఖ్య మంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందచేస్తున్నారన్నారు. అర్హులైన వారికి సకాలంలో ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడ వైఎస్సార్ కాలనీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్



**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 26** మధురవాడ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో శుక్ర వారం తెల్లవారుజామున పీ.ఎం.పాలెం పోలీసులు ముమ్మరంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు సీఐ జి.బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎస్ఐలు బి.నరేష్,ఎన్. శ్రావణి తమ సిబ్బందితో కలిసి కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీ లించారు తనిఖీల్లో భాగంగా స్థానికుల ఆధార్ కార్డులు కాలనీలో నిలిపి ఉంచిన వాహనాల పత్రాలను అధి కారులు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు ఈసందర్భంగా సీఐ మీడియాతో మాట్లాడు తూ ఇళ్ల యజమానులు కొత్తవారికి ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి పూర్తి వివరాలు,గుర్తింపు కార్డులు సేకరించాలని సూచించారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులు వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగం గానే ఈ తనిఖీలు చేపట్టి నట్లు అధికారులు వెల్ల డించారు.

# కొత్తపేటలో రంగ వర్ధంతి వేడుకలు

**గుంటూరు కొత్తపేట, డిసెంబర్ 26(లక్ష్యం న్యూస్)** గుంటూరు కొత్తపేట రంగా బొమ్మ వద్ద వంగవీటి యువత అధ్వర్యం లో రంగ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో వంగవీటి రంగ యువజన సభ్యులు పోతురాజు వెంకట్,పోతురాజు రామకృష్ణ,దాసరి ప్రసాద్ ,దుర్గా ప్రసాద్,సనక్కాయల శివుడు,సత్య,దిశంకర రాజు ,కిరణ్,తులసి రమణ మరియు దామోదర పాల్గోని రంగ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు.

# విద్యుత్ అదనపు లోడ్ గడువు తేదీ పొడిగించాలి

### మురికిపూడి ప్రసాద్ వినియోగదారులసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు



**చిలకలూరిపేట డిసెంబర్ - 26 (లక్ష్యం న్యూస్):** విద్యుత్ వినియోగదారులకుఅదనపు లోడ్ గడువు ఈ నెల 31 వరకు అని ప్రభుత్వం ప్రకటించింది కానీ ఎక్కువ మంది వినియోగదారులకు దీనిపై పూర్తిగా అవగాహన లేదని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఇంకా దీనిని విస్తృతంగా ప్రచారం చేయాలని, పొడిగించినందువల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన అన్నారు. విద్యుత్ వినియోగదారులపై పెనాల్టీలు రూపంలో భారం మోపటం, స్మార్ట్ మీటర్లు గురించి వినియోగదారులకు అవగాహన చేయకుండా రెసిడెన్షియల్ గా కూడా బిగిస్తామని అధికారులు వినియోగదారులకు తెలుపుతున్నారు అని, తడవుగా మీటర్లు మార్చి పరోక్షంగా భారం మోపుతున్నారు అని అన్నారు. పట్టణంలో ఉన్న వీధులలో గృహాలకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలు గజిబిజీగా ఉన్నాయని, ఒక సర్వీసు కదిలిస్తే అన్ని కదులుతున్నాయి అని తెలిపారు. విరిగిపోయిన, ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు గమనించి సరి చేయాలి అని ఆయన కోరారు. విద్యుత్ వినియోగదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి అని ఆయన సూచించారు.

## పేదల పక్షాన పోరాడిన మహానాయకుడు రంగా : ప్రత్తిపాటి

వంగవీటి రంగా విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.

పేదలకు అన్నదానం చేసిన ప్రత్తిపాటి.

రాధాతో తనకు సన్నిహిత సంబంధాలున్నాయి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట డిసెంబర్ - 26 (లక్ష్యం న్యూస్):**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షాన నిరంతరం పోరాడిన మహా నాయకుడు వంగవీటి మోహన్ రంగాఅని, ఆయన మనమధ్య లేకపోయినా.. ప్రజాసేవకు మంచి మార్గాన్ని చూపించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.చరిత్ర ఉన్నంతకాలం రంగా ప్రజల హృదయాల్లో ఉంటారని, ఆయన బాటలో తండ్రికి తగ్గ తనయుడిగా వంగవీటి రాధా ముందుకెళ్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాధా తనతో ఎంతో సన్నిహితంగా ఉంటారన్న ప్రత్తిపాటి తండ్రి ఆశయసాధనకోసం ఆయనతో కలిసి ఎప్పుడూ ముందుకు సాగుతానని స్పష్టంచేశారు.వంగవీటి రంగా 37వ వర్ధంతి సంద్భంగా పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన నిర్వాహకుల్ని పేరుపేరునా అభినందించి, స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రాధ రంగ మిత్రమండలి సభ్యులు అచ్చుకోల మురళీకృష్ణ, తోట శ్రీను, తోట బ్రహ్మస్వాములు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం






**చిలకలూరిపేట డిసెంబర్ -26 (లక్ష్యం న్యూస్):**
నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్షులు,కార్యదర్శుల నేతృత్వంలో గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,26వ వార్డులో క్లస్టర్,యూనిట్,అధ్యక్ష, కార్యదర్శులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులతో పర్యటించారు.స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. తదనంతరం అన్నా కాంటీన్ ను నాయకులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి, మాజీ కాన్సిలర్ నజీరున్నిసా బేగం,వార్డ్ అధ్యక్షులు రాఘవులు, అన్నపురెడ్డి లక్ష్మి,శివయ్య, అజీజ్,అహమద్,నారాయణ, బాజీ,వెంకటేశ్వర్లు మాస్టారు, బద్రి,బ్రూస్లీ,8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,9వ కో-క్లస్టర్ సయ్యద్ వహబ్,పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, అజహారుద్దీన్,కరీముల్లా, బాలాజీ,శ్రీకాంత్,అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్లో వ్యర్థాలను వదిలితే అపరాధ రుసుము ఖాయం



**గుంటూరు డిసెంబర్ 26( లక్ష్యం న్యూస్)**
నగరంలో డ్రైన్లలో వ్యర్థాలు వేసి, మురుగుపారుదలకు ఆటంకం కల్గించే వారిని గుర్తించి, వారికి భారీ అపరాధ రుసుం విధించడం, కమర్షియల్ సంస్థల అయితే సీజ్ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జేకేసీ కాలేజి రోడ్, డొంక రోడ్, ఏటుకూరు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డివైసిలో అందిన ఫిర్యాదులను, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్లలో వ్యర్థాలు వేయడం వలన మురుగుపారుదల నిలిచి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వార్డ్ సచివాలయాల వారీగా అలా వ్యర్థాలు వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులను ఆదేశించారు. అలాగే రోడ్ల మీద బిర్యానీలు లేదా వంటలు చేసి, రోడ్ డ్యామేజికి కారణం అవుతున్న వారి హోటల్స్ లేదా స్టాల్స్ ని సీజ్ చేయాలన్నారు. ఏటుకూరు రోడ్ లో రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను గమనించి, వాటిని తొలగించాలని ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. డొంక రోడ్ లోని 3 వంతెనల వద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న ర్యాంప్ ని సరిచేయాలని ఇంజినీరింగ్ అధికారులు ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా తడిపొడిగా వ్యర్థాలను సేకరించాలని, కార్మికులు, ఆర్పీలు, కార్యదర్శులు వ్యర్థాల విభజనపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. అలాగే హోం, క్లస్టర్ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటుని ప్రోత్సహించాలన్నారు.అనంతరం ఆర్టీఓ కార్యాలయం దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, వసతులు, ఆహార నాణ్యతపై ప్రజలను అడిగి తెలుసుకొని, అధికారులకు, అక్షయపాత్ర సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.పర్యటన ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రామిక ఉత్సవ్ ప్రారంభించనున్న కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

### ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ రాక








**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 26**
సిఐటియు 18వ అఖిల భారత మహాసభల సందర్భంగా విశాఖపట్నంలో డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు శ్రామిక ఉత్సవ్ ఘనంగా ప్రారంభం కానుంది. ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాలు వెనుక ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వారం పాటు జరిగే శ్రామిక ఉత్సవ్ కార్యక్రమాలను శుక్రవారం ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు,శ్రామిక ఉత్సవ్ ఉపాధ్యక్షులు కందారపు మురళి, కన్వీనర్ కె రమా ప్రభ వివరించారు. 27న శ్రామిక ఉత్సవ్ ను 27న జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంద్ర ప్రసాద్ ప్రారంభిస్తారు. ముఖ్య అతిధిగా ప్రముఖ సినీ నటులు ప్రకాష్ రాజ్ హాజరవుతారు. శ్రామిక ఉత్సవ్ లో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, 12 రకాల వైజ్ఞానిక ఎగ్జిబిషన్ లు, సాహిత్య సదస్సులు, కార్టూన్ ప్రదర్శనలు, షార్ట్ ఫిలిమ్స్, లక్షకు పైగా పుస్తక ప్రదర్శన, ఫోటో ప్రదర్శన, మానవ శరీర భాగాల (అనాటమీ) ప్రదర్శన ఉంటుంది.సిఐటియు జాతీయ మహాసభల సారాంశాన్ని అభ్యుదయకరంగాను, సుబోధకంగానూ ప్రజలకు వివరించడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఈనెల 27 నుంచి జనవరి రెండు వరకు జరగనున్నాయి. 28న ప్రముఖ గాయకుడు గోరేటి వెంకన్న, 29న డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, 30న ప్రముఖ నటి రోహిణి, ప్రముఖ నటులు మాదాల రవి, 31న సినీ దర్శకులు బాబి, జనవరి 1న సినీ దర్శకులు, నటుడు సత్యారెడ్డి, 2న ప్రముఖ తమిళ సినీ దర్శకులు రాజమురుగన్, సినీ దర్శకులు అట్టాడ సృజన్ తో పాటు ఉత్తరాంధ్రకు చెందిన పలువురు ప్రముఖులు, అభ్యుదయ సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొంటారు.ప్రతి రోజూ కళారూపాలు ఏడు రోజులపాటు ప్రతి రోజూ కళారూపాలను ప్రదర్శిస్తారు. గుజరాత్ రాష్ట్రం నుంచి 'గరా నృత్యం, కేరళ నుంచి కథాకళి, మోహిని అట్టంలను ప్రదర్శిస్తారు. సిఐటియు అఖిల భారత మహాసభల విశిష్టతను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ లో వందకు పైగా ప్రాంతాలలో శ్రామిక ఉత్సవ్ పేరిట లక్షలాది మంది సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ పాటలు, నృత్యరూపకం, దేశభక్తియుత పాటలు, నాటికలు, అభ్యుదయ కళారూపాలు ప్రదర్శించబడతాయి.రోజుకో థీమ్...శ్రామిక ఉత్సవ్ మొదటి రోజు సెక్యులరిజం, రెండవ రోజు సామాజిక న్యాయం, మూడవరోజు జెండర్ సమానత్వం, నాలుగవ రోజు 'డ్రగ్స్ ను వ్యతిరేకిద్దాం- భవిష్యత్ తరాలను కాపాడుకుందాం' ఐదవ రోజున 'కార్మిక కర్షక ఐక్యత' ఆరవ రోజున 'సమాన పనికి సమాన వేతనం' ఏడవ రోజు 'ఆహారం, ఆరోగ్యం, విద్య, ఉపాధి హక్కు' తదితర అంశాలు థీం గా ఉంటాయి. ఈ కార్యక్రమాలను ప్రజలు తిలకించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో శ్రామిక ఉత్సవ్ ప్రతినిధులు కె లక్ష్మయ్య, అనిల్, పి.త్రిమూర్తులు రెడ్డి, ఎల్లాజి,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల ఆధునీకరణ.. కొత్త రోడ్ల నిర్మాణం

## గుంటూరు నగర రూపురేఖలు మార్చేలా కొత్త ప్రాజెక్టులు

**నగర పాలక సంస్థ, గుంటూరు,డిసెంబర్ 26 (లక్ష్యం న్యూస్)**
గుంటూరు నగరంలో సుమారు 20.95 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు మరియు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు తెలిపారు. శుక్రవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు గారితో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 60 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు మరియు మేయర్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ ఆదాయం పెంపొందించుటకు నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఖాళీలు ఉన్న షాపులకు నిబంధనల ప్రకారం బహిరంగ వేలము నిర్వహించుటకు అనుమతించుట జరిగిందన్నారు. గుంటూరు నగరంలో పాత గుంటూరు ప్రాంతంలో సెంట్రల్ డివైడర్ నిర్మాణంనకు



మరియు ఆహ్లాదం కొరకు మరమ్మతులకు లోనై ఉన్న పార్కులను గుర్తించి వాటిని ఆధినిక హంగులతో అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో వార్డుల వారీగా అభివృద్ధి పనులు స్థానిక ప్రజాప్రతినిధులు, శాసన సభ్యులు మరియు అధికారుల ప్రతిపాదనల మేరకు ఆమోదించుట జరిగిందన్నారు. అంతేకాక ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు మరియు కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, కొమ్మినేని కోటేశ్వర రావు, నూకవరపు బాలాజీ, సెక్రటరీ బి. శ్రీనివాసరావు, డి.సిలు సి.హెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, యస్.ఈ సుందర్రామి రెడ్డి, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ఏపీఆర్ఈఐ సొసైటీ నుంచి ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి ఏపీఆర్డీసీ

## మారనున్న ఏపీఆర్ డిగ్రీ కళాశాల రూపు రేఖలు.







**విజయపురిసౌత్ : 26 డిసెంబర్ (లక్ష్యం న్యూస్ )**
స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలను ఏపీఆర్ఈఐ సొసైటీ నుంచి ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు ఏపీఆర్డీసీ,స్కూల్ ఎడ్యుకేషన్ కింద ఉండటం తో అధ్యాపకుల నియామకాలతో పాటు కేంద్ర నిధులు పొందేందుకు అవాంతరాలు ఏర్పడ్డాయి. ఏపీఆర్ఈఐ సొసైటీ లో డిగ్రీ కాలేజీలు లేకపోవడంతో విజయపురిసౌత్ లోని ఏపీఆర్డిసిలో అధ్యాపకుల కొరత ఏర్పడింది.ఇప్పుడు ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారడంతో కళాశాలలో నూతన అధ్యాపకులు భర్తీ కానున్నారు.అలాగే ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి వెళ్లడంతో పీఎం ఉష స్కీమ్ కు అర్హత సాధించి, కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా కళాశాల అభివృద్ధి కి రానున్నాయి.స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో మొత్తం 520 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం కళాశాలలో పనిచేస్తున్న 32 మంది అధ్యాపకుల్లో అత్యధికంగా కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులే ఉన్నారు.26 మంది అధ్యాపకేతర సిబ్బంది పనిచేస్తున్నారు. ఏపీఆర్ డిగ్రీ కళాశాల ఉన్నత విద్యా శాఖ పరిధిలోని మారడంతో కళాశాలలో పనిచేసే పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఏపీఆర్ఈఐ సొసైటీ లో ఉన్న రాష్ట్రంలోని ఇతర ఏపీఆర్ జూనియర్ కళాశాలలకు బదిలీ కానున్నారు. విద్యార్థుల వసతి గృహం సాంఘీక సంక్షేమ శాఖ ఆధీనంలోకి వెళ్లనుంది.ఏపీఆర్ డిగ్రీ కళాశాల ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారడంతో కళాశాల రూపు రేఖలు మారుతాయని పూర్వ విద్యార్థులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బ్యాంకింగ్ రంగం ప్రజా సంక్షేమానికి బలమైన ఆధారం

## కేంద్రమంత్రి పెమ్మసాని,ఎమ్మెల్యే గళ్ళా మాధవి




**గుంటూరుడిసెంబర్ 26( లక్ష్యం న్యూస్)**
ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలోరుణ సదుపాయం అందించాలనీ కేంద్రమంత్రి శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు.ఆయన అధ్యక్షతన బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెమ్మసాని,మాధవి మాట్లాడారు.సాధారణ ప్రజల నుంచి ప్రభుత్వాల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, లోన్లు, పాలసీలు, ప్రభుత్వ పథకాలు వంటి ప్రతి అంశంలోనూ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజలకు బలమైన బ్యాక్‌బోన్ లా నిలుస్తోందని కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.సమాజ హితానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సమర్ధవంతంగా సహకరిస్తున్న బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు తెలియజేశారు. అయితే కొన్ని బ్యాంకులు ఇంకా మరింత చురుకుగా స్పందించి, ప్రజల అవసరాలకు తగిన విధంగా సేవలు అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒక రోల్ మోడల్‌గా ముందుండి, బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లేందుకు స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిట్ ఫండ్లు, ప్రభుత్వ పథకాల అమలులో ప్రైవేట్ బ్యాంకుల భాగస్వామ్యం, వాటి సమయపాలన, యాక్టివ్ పార్టిసిపేషన్ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరగిందని తెలిపారు. పెమ్మసాని చంద్రశేఖర్ సూచించిన మార్గదర్శకాలను బ్యాంకులు సానుకూలంగా స్వీకరించి, నిర్దేశిత సమయంలో ప్రజలకు పూర్తి స్థాయిలో సహకరించాల్సిందిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు. తదుపరి సమీక్ష సమావేశానికి అన్ని బ్యాంకులు అన్ని విధాలుగా సహకారం అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సమావేశంలో పాల్గొన్న బ్యాంకర్లు, అధికారులు అందరికీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు.

# దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది:

## గుంటూరు శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో ఈశ్వరయ్య

**గుంటూరు డిసెంబర్ 26 (లక్ష్యం న్యూస్)**

కమ్యూనిస్టులది పోరాటాలు, త్యాగాలతో కూడిన చరిత్ర అని, అటువంటి మమ్మల్ని విమర్శించే అర్హత మతోన్మాదులకు లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. భారతదేశ స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు కీలక భూమిక పోషించారని, బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టడంలో అగ్రభాగాన నిలిచారన్నారు. ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అనేక నిర్బంధాలకు గురై జైలుకు సైతం వెళ్ళారని గుర్తుచేశారు. చరిత్రపై అవగాహన లేకుంటే తెలుసుకోవాలని, అంతేగాని సోషల్ మీడియాను వేదికగా చేసుకుని కమ్యూనిస్టులపై విమర్శలు సమంజసం కాదని సూచించారు. వ్యక్తులను చంపితే సిద్ధాంతాలు రూపుమాపబడవనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. దోపిడి సమాజం ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకే కమ్యూనిస్టు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ప్రకటించారు. సీపీఐ శత వసంతాల ముగింపు బహిరంగ సభ గుంటూరు అశోకనగర్లో శుక్రవారం జరిగింది. జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కరోజు కూడా పాల్గొనని చరిత్ర ఆర్ఎస్ఎస్‌ది అని విమర్శించారు. జాతీయ పతాకాన్ని ఆమోదించి ఎగురవేయలేని శక్తిహీనులని, మీరు దేశభక్తి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రామిక జనుల హక్కుల కోసం ఆశేష త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని చెప్పారు. అనేక సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యార్థి, యువజన, మహిళ, రైతు, కార్మిక వర్గ హక్కుల కోసం నిలబడిన పార్టీ సీపీఐ అని అన్నారు. దేశం ఆయా రంగాలలో ముందుకు వెళ్ళిందంటే అందులో కమ్యూనిస్టులు ఆలోచన, దార్శనికత తప్పకుండా ఉంటుందని నొక్కిచెప్పారు. మోదీ అధికారంలోకి వచ్చిన ఈ 12 సంవత్సరాల కాలంలో దేశం ఏ రంగంలో ప్రగతి సాధించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క భారీ పరిశ్రమను తెచ్చారా... ఒక్క భారీ ప్రాజెక్టునైనా నిర్మించారా అంటూ ప్రశ్నించారు. విద్యార్థి, యువజనులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను సైతం ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బ్యాంకులు, రైల్వే, రోడ్డు, ఎల్బాసీ ఇలా అన్ని వ్యవస్థలను అతలాకుతలం చేశారని, ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి ఆ చట్టానికి కూడా తూట్లు పొడిచారని అన్నారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజల హక్కులు కాపాడబడతాయని చెప్పారు. స్వాతంత్రోద్యమంతో పాటు అనేక పోరాటాలు, భూ పోరాటాల్లో గుంటూరు జిల్లా నాయకులు అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. వారి వారసత్వాన్ని, త్యాగాలు, విలువలు, పోరాటపటిమను మరింత ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. జనవరి




18న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు గుంటూరు జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వారి రాజకీయ ప్రయోజనాల కోసం శ్రామికవర్గం చెమటోడ్చి సృష్టిస్తున్న సంపద మొత్తంను కార్పొరేట్లకు దోచిపెడుతుందని మండిపడ్డారు. ఆధునిక పెట్టుబడిదారి విధానం తమ స్వీయ ప్రయోజనాల కోసం ప్రస్తుత రాజకీయ వ్యవస్థను తమకు అనుకూలంగా వినియోగించుకుంటుందని అన్నారు. ఒకవైపు గాంధీని చంపిన గాడ్సేకు గుడులు కడుతూ... మరొవైపు మహాత్మాగాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి జాతిపితను అవమానించిన ఈ ప్రభుత్వానికి ఒక్కరోజుకు కూడా ఢిల్లీలో కూర్చునే అర్హత లేదని విమర్శించారు. తమ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకు మతం పేరుతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కుట్ర నుంచి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీపై ఉందని అన్నారు. అందుకు సీపీఐని బలమైన శక్తిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్కుమార్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో నేడు సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆశేష త్యాగాలు చేయడంతో పాటు జమీందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిందని గుర్తుచేశారు. రాజభరణాల రద్దు చేయించడం, ప్రైవేటు బ్యాంకులను జాతీయకరణ చేయించిన పార్టీ సీపీఐ అని అన్నారు. కార్మికవర్గ హక్కుల కోసం ఎన్నో చట్టాలను రూపకల్పనకు కృషి చేసిన పార్టీ సీపీఐ అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి పెద్దఎత్తున పోరాటాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తొలుత శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా వాడవాడల ఆయా డివిజన్లలో పార్టీ పతాకాలను ఆవిష్కరించి గుంటూరు నగరంలోని పలు ప్రాంతాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డప్పు, బాణాసంచా మోత, కర్రసాము విన్యాసాలు, మహిళల కోలాట ప్రదర్శనల మధ్య ప్రదర్శనగా బహిరంగ సభ వేదిక వద్దకు నాయకులు చేరుకున్నారు. అక్కడ పార్టీ పతాకాన్ని ముప్పాళ్ల నాగేశ్వరరావు, మృతవీరుల స్థూపాన్ని జంగాల అజయ్కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు అలపించిన గేయాలు ఉత్తేజపరిచాయి. అనంతరం సీపీఐ గుంటూరు నగర కార్యదర్శి అకిటి అరుణ్ కుమార్ వక్తలకు స్వాగతం పలికారు. శత వార్షికోత్సవాల సందర్భంగా శంకర కంటి వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం మృతవీరుల కుటుంబసభ్యులకు సన్మానాలు చేశారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందెల నాసర్, జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, సీపీఐ జిల్లా నాయకులు షేక్ వలి, పుప్పాల సత్యనారాయణ, చిన్ని తిరుపతయ్య, ఆదేశ్వరరావు, ముప్పాళ్ళ శివశంకరరావు, రెంటాల కుమారి, నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, నాయకులు ఆకిటి రామచంద్రుడు, లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు జాన్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేవీపికాలనీలో కార్డెన్ సెర్చ్

## -40వాహనాలు, 2 ఆటోలు సీజ్

## –రౌడీషీటర్లకు ఎస్పీ వకుల్ జిందిల్ స్ట్రాంగ్ వార్నింగ్



**గుంటూరుడిసెంబర్ 26( లక్ష్యం న్యూస్)**

నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేవీపీ కాలనీలో శుక్రవారం వెస్ట్ డీఎస్పీ అరవింద్ బాబు నేతృత్వంలో కార్డెన్ సెర్చ్ జరిగింది. 500 గృహాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించి సరైన ధృవీకరణపత్రాలు లేని 40 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొని రౌడీషీటర్లు, గంజాయి కారణంగా ఇబ్బందులుఏమైనాగకలుగుతున్నాయా ? అని స్థానిక ప్రజలనుఅడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. ఏ సమాచారం ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని ప్రజలకుసూచించారు. నగరంపాలెం సీఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "ప్రజా దర్బార్"

## టిడిపి ఇంచార్జ్ రితిష్ రెడ్డి



**బద్వేలు డిసెంబర్,26 (లక్ష్యం న్యూస్):**

నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కె.రితేష్ కుమార్ రెడ్డి శుక్రవారం బద్వేలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "ప్రజా దర్బార్" నిర్వహించారు. బద్వేల్ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందాల్సిన సేవలను సత్వరం అందించేందుకు, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఈ ప్రజా దర్బార్ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు బద్వేలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్.ఐ కూడా పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అధికారుల సమక్షంలోనే పలు సమస్యలపై రితేష్ రెడ్డి చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బద్వేలు మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలను విన్నవించుకున్నారు.

# నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం

- డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు
- ర్యాష్ డ్రైవ్, అధిక శబ్దాలు చేసే సైలెన్సర్ల వినియోగం, మైనర్ డ్రైవింగ్ పై కేసులు నమోదు చేస్తాం
- బద్వేలు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.లింగప్ప హెచ్చరిక

**బద్వేలు డిసెంబర్,26(లక్ష్యం న్యూస్):**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు బద్వేలు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లింగప్ప పేర్కొన్నారు. సరైన పత్రాలు లేనిఅర్బన్ సర్కిల్ వాహనాలను సీజ్ చేస్తామని బద్వేలు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లింగప్ప తెలిపారు. మైనర్లు, లైసెన్స్ లేని వారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ డ్రైవింగ్ కింద పట్టుబడితే మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 185 కింద కేసులు బుక్ చేయబడతాయన్నారు.నేరస్థులకు జరిమానాలు మొదటి నేరానికి 10,000 లేదా 6 నెలల వరకు జైలు శిక్ష, తదుపరి నేరాలకు రూ.15,000 లేదా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, నేరస్థుడి డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడమే లేదా రద్దు చేయబడుతుందని సూచించారు.తద్వారా వారు దేశంలో డ్రైవింగ్ చేయడానికి అనర్హులవుతారన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయకరమైన ప్రమాదం జరిగితే భారతీయ న్యాయ సంహిత(ఇండియన్ పీనాల్ కోడ్)లోని సెక్షన్ 105 కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడుతుందని, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.లింగప్ప వెల్లడించారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారి వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని బద్వేలు అర్బన్అర్బన్ సర్కిల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.




లింగప్ప హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లింగప్ప హెచ్చరించారు.

# వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించాలి.

## మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి.



**బద్వేలు డిసెంబర్,26 (లక్ష్యం న్యూస్)**

వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించినట్లయితే అక్కడ సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహ రెడ్డి అన్నారు.బద్వేలు మండలంలో తిప్పనపల్లిలో,శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. ప్రతి వీధిలో డ్రైనేజీ నీటి నిల్వ గుంతలు తడి ప్రదేశాలు గుర్తించడం జరిగింది. ప్రతి ఇంటిలో లార్వా ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. వారికి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది. కాలువలలో అబేట్, నిల్వ ఉన్న నీటిలో లార్వా ఉత్పత్తి కాకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గత 20 రోజులుగా తిప్పనపల్లి, దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసి శుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది.సుదూర ప్రాంతాలకు పోకుండా అవసరమైన మెడికల్ క్యాంపులను నిర్వహించి, వారికి మెరుగైన వైద్యం అందించడం జరిగింది. ఆ మేరకు సహకరిస్తే మెరుగైన ఆరోగ్యం అందుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోవద్దని, ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, వైద్య సిబ్బంది మల్లేశ్వరి, స్వరూపరా రాణీ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో పిపిపి విధానమే పెద్ద స్కాం

## - ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ

**గుంటూరు డిసెంబర్ 26 (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ లో నేడు వైద్య రంగాన్ని పిపిపి విధానంలో కొనసాగించడం అతి పెద్ద స్కాం గా మారబోతుందని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ అనుమానాన్ని వ్యక్తం చేసింది.ఈనెల 26వ తేదీ గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ డా ॥ ఆలా వెంకటేశ్వర్లు, కో - కన్వీనర్లు కె.ఎస్ లక్ష్మణరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొరివి వినయకుమార్ తోపాటు జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. డా ॥ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో నిర్మించి నిర్వహించడం వలన ఆ భారం రోగులపై, వైద్య విద్యార్థులపై పడుతుందని, పిపిపి విధానంలో నిర్మించే విమానాశ్రయాలు, రహదారులతో వైద్య రంగాన్ని పోల్చకూడదని తెలిపారు. 4 ప్రభుత్వ వైద్య కళాశాలలకు రెండు పర్యాయాల టెండర్ల ప్రక్రియను నిర్వహించినా కేవలం ఒకే ఒక్క బిడ్ రావడానికి ప్రజా వ్యతిరేఖత గా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి పిపిపి విధానానికి స్వస్తి పలకాలని కోరారు. ఉద్యోగాలలో రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లను పరోక్షంగా అంత మొశీదిడంచడానికే చంద్రబాబు నాయుడు పిపిపి విధానం పట్ల అమిత ప్రేమను కనబరుస్తున్నారని విమర్శించారు. శాసనమండలి మాజీ సభ్యులు, రాష్ట్ర కో- కన్వీనర్ కె.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ పీపీపీ పద్ధతిలో నిర్వహించ తలపెట్టిన వైద్య కళాశాలలకు ఇప్పటికే అందిస్తున్న భూములు, వసతులు, సిబ్బందికి రెండేళ్ల పాటు వేతనాలు చెల్లించడమే కాక అదనంగా వయాబిలిటీ గ్యాప్ ఫండ్ పేరుతో అనుయాయులకు లబ్ధి చేకూర్చడం దేశంలో మరెక్కడా లేదని విమర్శించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, కో కన్వీనర్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ దేశంలో అనుమతి పొందిన ఏ ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలనైనా పిపిపి పద్ధతిలో ప్రైవేట్ యాజమాన్యానికి ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాల కాల వ్యవధిలోనే 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రారంభించి, ఐదింటిని సంపూర్ణంగా పూర్తి చేసి అమలులోకి తేవడం, మరో రెండిటిని పూర్తిచేస్తే నేటి ప్రభుత్వం భూసేకరణ జరిగి నిర్మాణంలో ఉన్న పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పూర్తి చేసేందుకు 20 సంవత్సరాలు పడుతుందని పేర్కొనడాన్ని ప్రభుత్వ అసమర్థతగా తెలిపారు. లాభాపేక్షతో ధనార్జన కేంద్రాలుగా మారిన బడా వైద్య సంస్థలకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్వహణ బాధ్యత అప్ప చెప్పడం భావ్యం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 65 మెడికల్ కళాశాలలో ఉండగా అందులో 38 ప్రభుత్వ మెడికల్ కళాశాలలని ఆంధ్రప్రదేశ్ లో ఉన్న38 మొత్తం మెడికల్ కళాశాలల్లో ప్రభుత్వ రంగంలో కేవలం 19 మాత్రమే ఉన్నాయన్నారు. దళిత బహుజన ఫ్రంట్




వ్యవస్థాపకులు రాష్ట్ర కో కన్వీనర్ కొరివి వినయ కుమార్ ప్రసంగిస్తూ 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలల విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరారు. జనవరి 9న విజయవాడలోని ధర్నా చౌక్ లో జరిగే సామూహిక నిరసన దీక్షను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని, పిపిపి విధానాన్ని వ్యతిరేకించే అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, బహుజన సంఘాలు భాగస్వామ్యులై సామూహిక నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారు. జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ వ్యవసాయ రంగం లో నిరంతరం నష్టాన్ని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రైతులకు కూడా వయాబిలిటీ గ్యాప్ ఫండ్ వర్తింప చేయగలరా అని రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

# వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కృషి చేయాలి

## జనసేన మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు




**విజయపురిసౌత్ : 26 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**

వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కు యువత కృషి చేయాలని మాచర్ల మండల జనసేన అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు అన్నారు.వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాచర్ల పట్టణంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం గుండెబోయిన సాంబశివరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వంగవీటి రంగా చేసి కృషి ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామిశెట్టి సైదారావు నాయుడు,గంధం మల్లయ్య, కొమెర లాలకృష్ణ,వెల్దండి శంకర్,జక్కా నరసింహారావు,రాచమల్ల నజూర్ యాదవ్,బత్తుల నరసింహా,సాయి కుమార్ నాయక్,జూంపాల సాయి తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO